# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 346, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 28 - ఫిబ్రవరి - 2025


## 'కుంభమేళాలో అసౌకర్యానికి గురైతే క్షమించండి'.. భక్తులకు మోదీ సందేశం



దిల్లీ: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు.

## SLBC టన్నెల్ దగ్గరికి ఎవరికీ అనుమతి ఇవ్వని అధికారులు




హైదరాబాద్: : SLBC టన్నెల్ చుట్టు అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. ఆ ఏరియాకు వెళ్లడానికి ఎవరికీ అనుమతి ఇవ్వడం లేదు. కనీసం మీడియాకు కూడా నో ఎంట్రీ అంటున్నారు. రాజకీయ నాయకుల సం దర్శ నను తిరస్కరిస్తున్నారు. కే వలం రెస్క్యూ ఆపరేషన్ బృందాలు, అధి కారులకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు.

## ట్రంప్ ప్రతిపాదనకు ఓకే చెప్పిన పుతిన్



- రక్షణ వ్యయాన్ని సగానికి తగ్గించుకుందామన్న ట్రంప్
- ట్రంప్ ప్రతిపాదనను స్వాగతించిన రష్యా అమెరికా
- ప్రతిపాదనను తిరస్కరించిన చైనా

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ - మూడో తేదీన ఫలితాలు !



అమరావతి : : తెలుగు రాష్ట్రాల్లో గత రెండు నెలలుగా రాజకీయ హడావుడికి కారణం అవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఏపీలో మూడు, తెలంగాణ మూడు స్థానాలకు పోలింగ్ జరిగింది. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఏపీలో వైసీపీ పోటీ చేయకపోవడంతో టీడీపీ ప్రధానంగా పోటీ లో ఉంది. తెలంగాణలో బీజేపీ మూడు స్థానాల్లో పోటీ చేయగా..కాంగ్రెస్ ఒక్క స్థానంలో పోటీ చేసింది.

ఏపీలో పలు చోట్ల డబ్బుల పంపిణీ

ఏపీలో రెండు గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. గ్రాడ్యుయేట్ స్థానాలకు టీడీపీ అభ్యర్థులను బరిలో నిలబెట్టారు. టీచర్ స్థానానికి ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు మద్దతు ప్రకటించారు. గుంటూరు, కృష్ణా ఉమ్మడి జిల్లాల నుంచి మిగతా..2లో

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో స్కిల్‌బీ అవగాహన ఒప్పందం



- స్కిల్‌బీ ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్‌కు జర్మన్ భాషలో శిక్షణ
- ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో ఉద్యోగాలు
- బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు

అమరావతి : రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపా దేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, స్కిల్‌బీ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... జర్మనీలో వృద్ధుల సంరక్షణ, ఆసుపత్రుల్లో 3 లక్షల మంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు. యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను మిగతా..2లో

# ఈ సారి మామూలు 'మే' కాదు.. మెగా మంత్!

### ఒకవైపు పెట్టుబడులు ఆకర్షిస్తున్న ప్రభుత్వం.. మరోవైపు సంక్షేమానికి సిద్ధం

- వచ్చే మే నెలలో తల్లికివందనం పథకం అమలు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు
- జూన్ లో ఖరీఫ్ ప్రారంభం అవుతుందని కనుక రైతుకు పెట్టుబడి సాయంగా మే నెలలోనే డబ్బులు వేస్తాం
- అదేవిధంగా మే నెలలో మరో కీలక పథకం అమలుకూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమ్మతి
- రైతు భరోసా కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏడాదికి ఆరు వేల రూపాయలు చెల్లిస్తుంది
- ఇది మూడు విడతలుగా రైతుల అకౌంట్లలో జమ చేస్తారు




అమరావతి : ఏపీలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే స్వయంగా ఈ విషయాన్ని ప్రకటించారు. తన ఎన్నికల హామీలైన తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, మత్స్యకారుల మిగతా..2లో

# హైదరాబాద్ రైజింగ్ ఆగదు.. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచాం

### తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు: సీఎం రేవంత్‌రెడ్డి

- తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు అన్నారు
- దేశంలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాం
- ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం




హైదరాబాద్: దేశంలోనే తెలంగాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం ఏడాదిలోనే దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఉద్యోగ కల్పనలో నంబర్‌వన్‌గా నిలిచామని చెప్పారు. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నా న్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో హెచ్‌సీఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్స వ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రం గా మారుస్తానని నేను చెప్పినప్పుడు మిగతా..2లో

## రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం దురదృష్టం



- మెట్రో రెండో దశ ప్రాజెక్టును కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపణ
- ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని కిషన్ రెడ్డి సవాల్
- రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారన్న కిషన్ రెడ్డి

## తుది దశకు చేరుకున్న ఏపీ బడ్జెట్ కసరత్తు.. కీలక శాఖలకు భారీగా కేటాయింపులు.!




అమరావతి : ఏపీ బడ్జెట్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ బడ్జెట్‌కు ముఖ్య లక్ష్యం రాష్ట్ర %+ూణూ% వృద్ధి రేటు 15 శాతం సాధించడం, 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందడమే. ఇందుకోసం మూలధన వ్యయాన్ని పెంచుతూ, దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. తమ పథకాల అమలుకు తగినంత నిధులు కేటాయించడమే కాకుండా, వాటి ఆర్థిక ప్రభావాన్ని సమీక్షించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల అమలుకు పెద్దపీట వేస్తోంది. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2.0, సామాజిక భద్రతా పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ కీలకమైనవి. వీటిలో కొన్నింటిని ఇప్పటికే అమలు చేస్తున్నారు.

## హిందీ-సంస్కృతం.. 25 ఉత్తరాది భాషలను నాశనం చేశాయి: సీఎం స్టాలిన్




- హిందీ భాషను కచ్చితంగా నేర్చుకోవాలన్న నిబంధనను వ్యతిరేకిస్తున్నాం
- హిందీ భాష ఆధిపత్యం వల్ల నాశనమైనట్లు స్టాలిన్ తన లేఖలో తెలిపారు
- హిందీ-సంస్కృతం అమలు వల్ల తమిళ సంస్కృతి నష్టపోతుంది

## ప్రమాదంపై ప్రభుత్వానికే స్పష్టత లేదు : హరీష్ రావు



నేడు తమను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, బాధిత కుటుంబాలను దాచిపెట్టారు

సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కలగవద్దనే ఇక్కడికి రాలేదు

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు గురువారం ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్దకు చేరుకున్నారు. టన్నెల్ వద్ద రెస్క్యూ ఆపరేషన్ పనులను పరిశీలించిన అనంతరం మిగతా..2లో

# వైసీపీ ఫ్యూచరేంటి.. జగన్ ఏం చేయాలి ..!

### వైసీపీకి ఇప్పుడు దిక్కు తోచని పరిస్థితిని కల్పిస్తోంది. సాధారణంగా కూటమి పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో చికాకులు..

- మరో 4 సంవత్సరాలకు పైగానే వ్యవహారం సాగనుంది
- భీషణ ప్రతిజ్ఞల తో వైసీపీ కేడర్ సహా ఎమ్మెల్యేలు కూడా నలిగిపోతున్నారు
- వైసీపీకి ఇప్పుడు దిక్కు తోచని పరిస్థితిని కల్పిస్తోంది
- ఈ నేపథ్యంలో వైసీపీ భవిష్యత్తు ఏంటి? ఎలా ముందుకు సాగాలి?
- గతంలో ఓదార్పు యాత్రలద్వారా లభించిన సానుభూతిని తిరిగి జగన్ పొందేందుకు అవకాశం ఉంటుంది



అమరావతి : : ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కే అవకాశం లేదు. ఇది ఇస్తే తప్ప అసెంబ్లీకి వచ్చేది లేదని జగన్ ప్రకటన. ఈ రెండు పరిణామాల మధ్య ఏపీ ప్రతిపక్షం వైసీపీ నలిగిపోతోంది. ఒకవైపు కూటమి సర్కారు పంతం.. మరోవైపు.. తమ పార్టీ అధినేత భీషణ ప్రతిజ్ఞలతో వైసీపీ కేడర్ సహా ఎమ్మెల్యేలు కూడా నలిగిపోతున్నారు.

## 'కుంభమేళాలో అసౌకర్యానికి గురైతే క్షమించండి'.. భక్తులకు మోదీ సందేశం

మొదటి పేజి తరువాయి

ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. "ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం". "ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉంది" అని మోదీ రాసుకొచ్చారు.

కుంభమేళాకు హార్వర్డ్ ప్రొఫెసర్ల ప్రశంసలు

ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. "ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా" అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

## SLBC టన్నెల్ దగ్గరికి ఎవరికీ అనుమతి ఇవ్వని అధికారులు

మొదటి పేజి తరువాయి

48 గంటల్లో సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొస్తాం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో టన్నెల్ వద్ద సహాయక చర్యలు వేగవంతం అయ్యాయి. ఈ నేపథ్యంలో టన్నెల్ చుట్టు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఈ ఆంక్షాలు విధించారు.

కొనసాగుతోన్న టీబీటీ మిషన్ కటింగ్ పనులు..

ఎస్ఎల్బీసీ సొరంగంలో ఉన్న టీబీటీ మిషన్‌ను కట్ చేసేందుకు జేపీ కంపెనీ సంస్థ యజమాని జయప్రకాష్ గౌర్ అనుమతి లభించింది. దీంతో గత అర్ధరాత్రి నుంచి గ్యాస్ కటింగ్ మిషన్‌తో టీబీటీ మిషన్‌ను కట్ చేసే పనులను వేగవంతం చేసినట్లు సమాచారం. ఈ రిస్క్యూ ఆపరేషన్‌లో NDRF, SDRF,, నేవి, ఆర్మీ నిపుణులతో పాటు రాట్ హోల్ మైనర్స్ ప్రత్యేక నిపుణులు భాగస్వామ్యం అయ్యారు. ప్రమాద సమీప స్థలానికి చేరుకొని పేరుకుపోయిన బురదను బయటికి పంపి చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు ఎస్ఎల్బీసీ సొరంగంలో చేపడుతున్న సహాయక చర్యలు ఏ విధంగా కొనసాగుతున్నాయి అనే విషయాలను అధికార యంత్రం బయటికి పొక్కనివ్వడం లేదు.

## ట్రంప్ ప్రతిపాదనకు ఓకే చెప్పిన పుతిన్

న్యూఢిల్లీ : అంతర్జాతీయంగా ఒక కీలక పరిణామానికి అమెరికా శ్రీకారం చుడుతోంది. దేశాల మధ్య యుద్ధాల కారణంగా ఆయా దేశాలకు రక్షణ వ్యయం పెరుగుతోంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా తన రక్షణ వ్యయాన్ని గణనీయంగా పెంచింది. ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచిన అమెరికా సహా పలు దేశాలు పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో అనేక దేశాలు హర్షించే ఒక ప్రతిపాదనను అమెరికా చేసింది. రక్షణ ఖర్చులను 50 శాతం తగ్గించుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా, చైనాలకు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్వాగతించారు. అయితే చైనా మాత్రం దీనికి అంగీకరించలేదు. ట్రంప్ ప్రతిపాదనకు పుతిన్ సానుకూలంగా స్పందించడంతో, ఒకప్పుడు ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగిన అమెరికా, రష్యా మధ్య స్నేహం చిగురించే ఆశలు కనిపిస్తున్నాయి. ట్రంప్ సూచన మంచి ప్రతిపాదన అని పుతిన్ పేర్కొన్నారు. ఇటువంటి ఫలితాలను అన్వేషించడానికి చర్చలకు మాస్కో సిద్ధంగా ఉందని పుతిన్ ప్రకటించారు. అయితే, విస్తరణ వాదంతో అన్ని సరిహద్దు దేశాలతో గొడవలు పెట్టుకుంటున్న చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ మాత్రం అమెరికా ప్రతిపాదనను తిరస్కరించారు. ట్రంప్ ప్రతిపాదనపై ఓ టీవీ ఇంటర్వ్యూలో మాస్కో వైఖరిని ప్రశ్నించగా, రష్యా అధ్యక్షుడు పుతిన్ సమాధానమిచ్చారు. ఇది మంచి ఆలోచనగా తాను భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 'అమెరికా రక్షణ బడ్జెట్ 50 శాతం తగ్గిస్తుంది. మనం కూడా 50 శాతం తగ్గిస్తాం. ఆపై చైనా కూడా చేరితే అంగీకారం కుదురుతుంది' అని పుతిన్ అన్నారు. చైనా తరపున తాను మాట్లాడటం లేదని చెబుతూనే రష్యా మాత్రం కచ్చితంగా చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు. రక్షణ ఖర్చులకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రతిపాదనకు రష్యా అధ్యక్షుడు పుతిన్ అంగీకరించడం చూస్తే ఉక్రెయిన్ యుద్ధ విరమణకు సానుకూల సంకేతాలు కనిపిస్తున్నాయి.

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ - మూడో తేదీన ఫలితాలు !

మొదటి పేజి తరువాయి

టీడీపీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఉభయగోదావరి జిల్లాల అభ్యర్థిగా రాజశేఖరం పోటీ చేశారు. వైసీపీ ఈ సారి ఎన్నికల్లో పోటీ చేయలేదు. దాంతో తెలుగుదేశం పార్టీతో ఇతర అభ్యర్థులు పోటీ పడ్డారు. బరిలో భారీగా అభ్యర్థులు నిలిచిన టీడీపీ ప్రధాన పార్టీగా బరిలో ఉంది. ఏపీలో అన్నిచోట్లా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అయితే పలు చోట్ల అధికారులు టీడీపీకి మద్దతుగా పని చేశారన్న ఆరోపణలు వచ్చాయి. పోలింగ్ బూత్ల వద్ద స్లిప్పులు ఇచ్చే కేంద్రాల్లో ప్రచార పోస్టర్లు ఉంచారని.. నేరుగా ఓటర్లకు ఒక్కో ఓటుకు రూ. మూడు వేల చొప్పున పంచారని ఇతర అభ్యర్థులు ఆరోపించారు. మాజీ ఎంపీ హర్షకుమార్ కొన్ని వీడియోలను మీడియాకు పంపించారు. ఇలాంటి చిన్న చిన్న ఘటనలు మినహా మిగతా అంతా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చంద్రబాబు, లోకేష్ తాడేపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అరవై శాతానికిపైగా ఓటింగ్ నమోదయినట్లుగా తెలుస్తోంది. బ్యాలెట్ పేపర్ తో నిర్వహించిన ఓటింగ్ కావడంతో పూర్తి వివరాలు రావడానికి మరో రోజు పట్టవచ్చని భావిస్తున్నారు.

తెలంగాణలో ప్రశాంతంగా పోలింగ్

తెలంగాణలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. బీఆర్ఎస్ బరిలో లేకపోవడంతో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీ కూడా ఒక్క గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలోనే పోటీ చేసింది. మిగతా రెండు టీచర్ ఎమ్మెల్సీలకు మిత్రపక్షాలకు మద్దతు ఇచ్చింది. ఆ ఒక్క స్థానంలో గెలిచి తీరాలని కాంగ్రెస్ , బీజేపీ గట్టిగా ప్రయత్నించాయి. పోలింగ్ కూడా జోరుగా సాగింది. అరవై శాతానికిపైగా ఓటింగ్ నమోదయ్యాయి. ఎక్కడా చిన్న చిన్న వివాదాలు కూడా తలెత్తకుండా పోలింగ్ ముగిసింది.

మూడో తేదీన ఫలితాలు

మూడో తేదీన కౌంటింగ్ జరుగుతుంది. బ్యాలెట్ పేపర్లతో నిర్వహించిన ఎన్నిక కావడంతో కౌంటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా సాగనుంది. అదే సమయంలో గెలుపు లెక్క కూడా వేరుగా ఉంటుంది. పోలైన ఓట్లలో యాభై శాతం వస్తేనే ఎవరైనా గెలుస్తారు.లేకపోతే రెండో ప్రాధాన్యత ఓటును లెక్కించాల్సి ఉంటుంది.

## మంత్రి నారా లోకేశ్ సమక్షంలో స్కిల్‌బీ అవగాహన ఒప్పందం

మొదటి పేజి తరువాయి



అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ వల్ల ప్రతి ఏటా వెయ్యి మంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్ర గౌతమ్, సీఈఓ ఉజ్వల్ చౌహన్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10వేల మందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్‌బీ అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్‌మెంట్ స్టార్టప్‌లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ భాగస్వామ్యంతో బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్‌బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏపీఎస్ఎస్‌డీసీలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఏపీని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేల మందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్‌బీ ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఏపీఎస్-ఎస్‌డీసీ సీఈఓ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండీ రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.

# ఈ సారి మామూలు 'మే' కాదు.. మెగా మంత్!

మొదటి పేజి తరువాయిం

భరోసా వంటి మూడు కీలక పథకాలు ఎప్పుడు ప్రారంభించేది వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలు అవుతున్నా హామీలు అమలు చేయడం లేదన్న విమర్శల నడుమ.. మరో రెండు నెలల్లో మూడు పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో వస్తున్న మే నెల మెగా మంత్ అంటూ కూటమి కార్యకర్తలు సంబరాలు చేస్తున్నారు. ఏపీలో టీడీపీ కూటమి గ్రాండ్ విక్టరీ అందించిన సూపర్ సిక్స్ పథకాల్లో ప్రధానమైనది తల్లికి వందనం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ 15 వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. అంతేకాకుండా రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు తన ఎన్నికల ప్రచారంలో.. పిల్లలను ఉద్దేశించి నీకు 15 వేలు.. నీకు 15 వేలు.. నీకు 15 వేలు అంటూ తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం వైరల్ అయింది. అయితే గత విద్యా సంవత్సరం ఆరంభంలో అధికారంలోకి వచ్చిన కూటమి ఆర్థిక పరిస్థితులపై అంచనా లేకపోయడంతో అమలు చేయలేకపోయింది. ఇదే అదునుగా ప్రతిపక్షం విమర్శలు గుప్పిస్తూ వస్తోంది. ఈ పరిస్థితుల్లో వచ్చే మే నెలలో తల్లికివందనం పథకం అమలు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించడంతో విమర్శలకు చెక్ పెట్టినట్లైంది. ఇక అన్నదాతా సుఖీభవ పథకం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల అందజేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ, ఆర్థిక సమస్యల వల్ల 9 నెలలుగా ఈ పథకాన్ని అందజేయలేకపోయారంటున్నారు. దీనిపైనా ప్రతిపక్షం విమర్శలు ఎక్కుపెట్టింది. అయితే కూటమి మాత్రం అన్ని భరిస్తూ తగిన సమయంలోనే పథకాలు అంటూ చెప్పుకొచ్చింది. ఇక జూన్ లో ఖరీఫ్ ప్రారంభం అవుతుందని కనుక




రైతుకు పెట్టుబడి సాయంగా మే నెలలోనే డబ్బులు వేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రైతు భరోసా కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు ఏడాదికి ఆరు వేల రూపాయలు చెల్లిస్తుంది. ఇది మూడు విడతలుగా రైతుల అకౌంట్లలో జమ చేస్తారు. ఈ మొత్తానికి అదనంగా మరో రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు చెల్లించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న పద్ధతిలోనే రైతులకు మూడు విడతలుగా ఈ రూ.20 వేలు అందుతుంది. అదేవిధంగా మే నెలలో మరో కీలక పథకం అమలుకూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమ్మతి తెలియజేశారు. అదే మత్స్యకార భరోసా. ఏటా మే నెలలో మత్స్యకారులకు వేట నిషేధం విధిస్తారు. ఆ సమయంలో చేపలు గుడ్లు పెడుతుంటాయి. అందువల్ల సముద్రంలో వేటను ప్రభుత్వం నిషేధించింది. ఈ కాలంలో మత్స్యకారుల కుటుంబ ఖర్చుల కోసం ఏటా రూ.10 వేలు చెల్లించేది. ఈ మొత్తాన్ని కూడా మే నెలలోనే వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో మూడు కీలక పథకాలను ఒకే నెలలో అమలు చేయనుండటం ఆసక్తికరంగా మారింది. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి రాష్ట్రంలో రోడ్లు బాగుచేయడంతోపాటు మౌలిక వసతుల కల్పనకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఈ 9 నెలల్లో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని మాత్రమే అమలు చేశారు. ఇప్పుడు కీలకమైన మూడు పథకాలకు ముహూర్తం ఫిక్స్ చేయడం, బడ్జెట్ లోనూ ఈ మేరకు నిధులు విడుదల చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఒకవైపు పెట్టుబడులు ఆకర్షిస్తున్న ప్రభుత్వం.. మరోవైపు సంక్షేమానికి సిద్ధమవడంతో ఇన్నాళ్లు ఎదుర్కొంటున్న విమర్శలకు చరమగీతం పాడాలని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# హైదరాబాద్ రైజింగ్ ఆగదు.. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచాం

మొదటి పేజి తరువాయి

అది సాధ్యం కాదని కొంద రన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబయి, దిల్లీ, బెంగళూరు, చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాక.. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ హబ్‌గా మారుస్తున్నాం. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ, హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి కచ్చితంగా తెలియదు.. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను ఇటీవలే ప్రారంభించాం. ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాల్లో ఒకటైన బయో ఆసియా సదస్సును నిర్వహించాం. గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 2.2 లక్షల మందికిపైగా ఉద్యోగులతో 60 దేశాల్లో ఆపరేట్ చేస్తోంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్‌కు వచ్చినప్పటి నుంచి హెచ్‌సీఎల్ అంచలంచెలుగా పెద్ద స్థాయికి ఎదిగింది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి

దేశంలో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని గర్వంగా




చెబుతున్నానని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

అప్పుడు సాధ్యం కాదన్నారు..

'ప్రతిరోజూ బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంవోయూల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోంది. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా నిలిచాం. మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయి. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని నేను చెప్పినప్పుడు అది సాధ్యం కాదని కొందరు అన్నారు' అని సీఎం వివరించారు.

ఇప్పుడు నమ్ముతున్నారు..

'రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారు. తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు. మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు.. కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్‌లో హైదరాబాద్‌ను నంబర్ వన్‌గా చేశాం. రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్‌కు హబ్‌గా మారుస్తున్నాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

రైజింగ్ ఆగదు..

'ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట తెలంగాణ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి ఖచ్చితంగా తెలియదు. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్‌ను కొద్దిరోజుల కిందట ప్రారంభించుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

గర్వకారణంగా నిలిచింది..

'గ్లోబల్ కంపెనీగా హెచ్‌సీఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది. 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి.. అంచెలంచెలుగా హెచ్‌సీఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో.. దాదాపు 5 వేల మందితో కేఆర్‌సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్‌సీఎల్ టెక్ హైదరాబద్‌లో గొప్ప పనులు చేస్తుంది' అని సీఎం వివరించారు.

## ప్రమాదంపై ప్రభుత్వానికే స్పష్టత లేదు : హరీష్ రావు

మీడియాతో మాట్లాడారు. సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కలగవద్దనే ఇక్కడికి రాలేదని ఆయన పేర్కొన్నారు. ఘటన జరిగిన 6 రోజుల తర్వాత కూడా ప్రమాదంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంపై హరీష్ రావు మండిపడ్డారు. నేడు తమను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, బాధిత కుటుంబాలను దాచిపెట్టరని అన్నారు. రెస్క్యూ బృందాలకు, ప్రభుత్వ బృందాలకు మధ్య సమన్వయం లేదని వెల్లడించారు. మంత్రులు రోజూ హెలికాప్టర్లో వస్తున్నారు పోతున్నారని, అదేమన్నా టూరిస్ట్ స్పాట్ అనుకున్నారా అని హరీష్ రావు మండిపడ్డారు. ఇప్పటికీ కన్వేయర్ బెల్ట్ పని చేయడం లేదని, ప్రమాదం జరిగిన ఇన్నిరోజుల తర్వాత తట్టెడు మట్టి మాత్రమే బయటకు తెచ్చారని.. హడావుడి చేయడం తప్ప ఏమీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ లో చిక్కుకున్న 8 మంది ప్రాణాలపై ప్రభుత్వ చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా శిథిలాల తొలగింపు పనుల్లో వేగం పెంచాలని, నిపుణుల సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగినా సీఎం రేవంత్ రెడ్డి కి ఇక్కడికి వచ్చేందుకు టైమ్ దొరకడం లేదు, కాని ఎన్నికల ప్రచారానికి, ఢిల్లీ టూర్లకు మాత్రం ఆయనకు టైం దొరుకుతుందని అన్నారు. కాంగ్రెస్ 14 నెలల పాలనలో 4 ప్రాజెక్టులు కొట్టుకుపోయాయని, మరోవైపు కృష్ణా జలాలు ఏపీ తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నాయకులు ఒక్కరు కూడాఆ నోరు మెదపడం లేదు ఎందుకని హరీష్ రావు నిలదీశారు.

## హిందీ-సంస్కృతం.. 25 ఉత్తరాది భాషలను నాశనం చేశాయి: సీఎం స్టాలిన్

చెన్నై: హిందీ భాషకు వ్యతిరేకంగా తమిళనాడు తన పోరాటాన్ని ఉధృతం చేసింది. ఆ భాషను ఎట్టి పరిస్థితిలో అమలు చేయబోమని ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళ భాషను, తమిళ సంస్కృతిని కాపాడుకునేందుకు పోరాటం చేస్తానన్నారు. హిందీ భాషను కచ్చితంగా నేర్చుకోవాలన్న నిబంధనను వ్యతిరేకిస్తున్నామని, హిందీ భాష ఓ మాస్క్ అయితే, సంస్కృతం ఓ కనిపించని ముఖం అన్నారు. పార్టీ కార్యకర్తలకు రాసిన లేఖలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. మూడు భాషలు నేర్చుకోవాలని కేంద్ర సర్కారు కొత్తగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తెచ్చిన విషయం తెలిసిందే. అయితే కేంద్ర నిర్ణయాన్ని డీఎంకే వ్యతిరేకిస్తున్నది. బీహార్, యూపీ, మధ్యప్రదేశ్‌లో మాట్లాడే మిథిలీ, బ్రజ్‌భాషా, బుందేల్‌ఖండ్, అవధి లాంటి స్థానిక భాషలు.. హిందీ భాష ఆధిపత్యం వల్ల నాశనమైనట్లు స్టాలిన్ తన లేఖలో తెలిపారు. హిందీ-సంస్కృత భాషల ఆధిపత్యం వల్ల ఉత్తరాదికి చెందిన సుమారు 25 ప్రాచీన భాషలు అంతరించిపోయినట్లు స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. శతాబ్ద కాలం నాటి ద్రవిడ ఉద్యమం వల్ల.. తమిళ భాష, సంస్కృతిని రక్షించుకునట్లు చెప్పారు. మూడు భాషల పాలసీ షెడ్యూల్ ద్వారా.. చాలా వరకు రాష్ట్రాల్లో సంస్కృతాన్ని మాత్రమే ప్రమోట్ చేస్తున్నారని స్టాలిన్ ఆరోపించారు. బీజేపీ పాలిత రాజస్థాన్‌లో.. ఉర్దూ టీచర్లకు బదులుగా సంస్కృత టీచర్లను రిక్రూట్ చేస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ తమిళనాడులో త్రిభాషా విధానాన్ని అమలు చేస్తే, అప్పుడు మాతృభాషని పట్టించుకోరు అని, భవిష్యత్తు అంతా సంస్కృతమే అవుతుందని స్టాలిన్ తెలిపారు. ద్రవిడ నేత, దివంగత మాజీ సీఎం సీఎన్ అన్నాదురై.. తమిళనాడులో ద్విభాషా విధానం అమలుకు ప్రాముఖ్యత ఇచ్చినట్లు చెప్పారు. హిందీ-సంస్కృతం అమలు వల్ల తమిళ సంస్కృతి నష్టపోతుందని ఆయన అంచనా వేసినట్లు స్టాలిన్ చెప్పారు.

## రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం దురదృష్టం

రేవంత్ రెడ్డి వంటి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కిషన్ రెడ్డి ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నారంటూ రేవంత్ రెడ్డి నిన్న ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టును కేంద్ర కేబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు రేవంత్ రెడ్డి నిరూపించాలని సవాల్ చేశారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధానాలకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రం నుండి నిధులు తెచ్చి తెలంగాణను అభివృద్ధి చేస్తానని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చెప్పారా? అని ప్రశ్నించారు.

## తుది దశకు చేరుకున్న ఏపీ బడ్జెట్ కసరత్తు.. కీలక శాఖలకు భారీగా కేటాయింపులు.!

మొదటి పేజి తరువాయి




మరికొన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని ప్రకటించారు. ఈ హామీల అమలుకు భారీగా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నా, సంక్షేమ పథకాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధిని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు ప్రభుత్వం మూడేళ్లలో రూ.60,000 కోట్ల వ్యయంతో అమరావతిని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థల నుంచి రూ.30,000 కోట్ల పైగా రుణాలకు హామీ తెచ్చుకున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ సందర్భంగా దీనిపై మరింత క్లారిటీ ఇవ్వనుంది. పట్టణ పునరుద్ధరణ ప్రాజెక్టులు, మెరుగైన రహదారి కనెక్టివిటీ, పరిశ్రమల వృద్ధి, పునరుత్పత్తి శక్తి రంగాల్లో పెట్టుబడులు బడ్జెట్‌లో ముఖ్య ప్రాధాన్యత పొందనున్నాయి. ముఖ్యంగా డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌ల అభివృద్ధి, తయారీ పరిశ్రమల వృద్ధి తదితర రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, ఆరోగ్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉచిత ఆరోగ్య సంరక్షణ పథకాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల బలోపేతం ఈ బడ్జెట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఆర్థిక శాఖకు 28 శాఖల బడ్జెట్ సమీక్షలు పూర్తి కావడంతో, మంత్రులంతా తమ శాఖలకు అధిక నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ మంత్రిత్వ శాఖ మాత్రమే రూ.37,000 కోట్లు కోరగా, ప్రభుత్వం రూ.27,000 కోట్లు కేటాయించేందుకు సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఈ పూర్తి స్థాయి బడ్జెట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని స్థిరపరిచేలా, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల పెట్టుబడులకు సమతుల్యత కల్పించేలా ఉండబోతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# వైసీపీ ఫ్యూచరేంటి.. జగన్ ఏం చేయాలి ..!

మొదటి పేజి తరువాయి



ఇదే పరిస్థితి కొనసాగుతుందని అనుకున్నా.. ఇదేమీ రేపో మాపో తేల్చే అంశం కాదు. తేలే అంశం కూడా కాదు. మరో 4 సంవత్సరాలకు పైగానే వ్యవహారం సాగనుంది. మరోవైపుఈ కేసు కోర్టులో ఉందని అనుకున్నా.. నిర్ణీత కాల వ్యవధిలో ఈ కేసును పరిష్కరించాలన్న నియమాలేమీ కోర్టుకు లేదు. దీంతో వైసీపీ ఎమ్మెల్యేలు అంతర్మథనం చెందుతున్నారు. మరో వైపు.. కూటమి కూడా బలంగా ఉండడం... తమ బంధం మరింత బలపడుతుందన్న వాదనలు చేయడం కూడా.. వైసీపీకి ఇప్పుడు దిక్కు తోచని పరిస్థితిని కల్పిస్తోంది. సాధారణంగా కూటమి పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో చికాకులు.. పెకాకులుగా మారి.. బంధాలు బలహీన పడుతున్న పరిస్థితి ఉంటుంది. కానీ, ఇలాంటి వాటిని తాము సంయుక్తంగా ఎదుర్కొంటామే తప్ప.. తాము బలహీన పడేది లేదన్నది కూటమి చెబుతున్న మాట. ఇది మరింతగా వైసీపీలో రచ్చకు దారితీస్తోంది. అంటే.. తాము ఒంటరిగానే మరోసారి పోరుకు సిద్ధం కావాల్సి ఉంటుంది.ఈ నేపథ్యంలో వైసీపీ భవిష్యత్తు ఏంటి? ఎలా ముందుకు సాగాలి? జమిలి వచ్చినా.. సాధారణమే జరిగినా.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. వైసీపీని తీరం చేర్చేందుకు ఉన్న మార్గాలు ఏంటనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మరీ ముఖ్యంగా అధినేత వ్యవహార శైలిని కూడా తప్పుబడుతున్న నాయకులు పెరుగుతున్నారు. "సభకు వెళ్దాం.. రాలేదన్న అపవాదు ఎందుకు? పైగా ప్రజలకు కూడా అన్నీ అర్థమవుతున్నాయి" అని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించినట్టు పార్టీ వర్గాల మధ్యే చర్చ సాగుతోందంటే.. సభకు వెళ్లే విషయంపై ఎంతగా మథన పడుతున్నారో అర్థం అవుతుంది. ఈ నేపథ్యంలో జగన్ ముందున్న ప్రధాన కర్తవ్యాలు రెండే రెండు. ఒకటి సభకు వెళ్లడం. తద్వారా ఎదురయ్యే అన్ని అవమానాల ను ఆయన భరించడం.. తద్వారా.. ప్రజల నుంచి సానుభూతిని రాబట్టుకోవడం. వచ్చే నాలుగేళ్లలో సభలో తమ గురించి అవమానాలు ఎదుర్కొన్నారన్న సంకేతాలు పంపించడం ద్వారా.. గతంలో ఓదార్పు యాత్రలద్వారా లభించిన సానుభూతిని తిరిగి జగన్ పొందేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా రెండో అంశం ప్రజల మధ్యకు వెళ్లడం. ప్రజల సమస్యలను ప్రస్తావించడం.. తెలుసుకోవడం ద్వారా.. వాటిని ఎక్కువగా ప్రచారంలోకివచ్చేలా చేయడం. ఈ రెండు మాత్రమే వైసీపీకి జవజీవాలు అందిస్తాయని అంటున్నారు పరిశీలకులు.

# ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతం



రెంటచింతల, మండల రిపోర్టర్-శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : గురువారం నిర్వహించిన ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక మండల కేంద్రమైన రెంటచింతలలో ప్రశాంతంగా జరిగింది. స్థానిక వై ఆర్ ఎస్ ఉన్నత పాఠశాలలోని 323 పోలింగ్ బూత్ లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలో 88. 46 శాతం ఓట్లు పోలేనట్లు ఎన్నిక అధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి తెలిపారు. మొత్తం ఓటర్లు 832 కాగా ఎన్నికలో 736 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఉదయం మందకొండిగా సాగిన పోలింగ్ సాయంత్రం పోలింగ్ సమయం ముగిసేనాటికి ఓటర్లు క్యూలో ఉండటంతో అధికారులు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం వారికి కల్పించారు. కాగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి రెండు పర్యాయాలు రెంటచింతలకు వచ్చి ఎన్నిక సరళిపై స్థానిక టీడీపీ నేతలతో సమీక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి రామకృష్ణ మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో పోలింగ్ బూత్ వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె శ్రీనివాసరావు పోలింగ్ బూత్ ను సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎన్నిక సరళిని తహసీల్దార్ అర్జున్ నాయక్, ఎంపీడీవో సరోజినీ దేవి, ఎస్సై నాగార్జున పర్యవేక్షించారు.

## రేషన్ కార్డుదారులు కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి :-తహసిల్దార్ సౌజన్య లక్ష్మి.

లేపాక్షి,రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) ఫిబ్రవరి 27.లేపాక్షి మండల వ్యాప్తంగా వున్న రేషన్ కార్డు దారులందరూ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు 5 సంవత్సరాల లోపు, 80 సంవత్సరాల పైబడిన వారు తప్ప మిగిలిన వారందరూ రేషన్ కార్డు కొరకు కేవైసీ చేసుకోవాలన్నారు మార్చి నెల 15 లోపు తమ రేషన్ షాప్ నందు కచ్చితంగా కేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు.

## లేపాక్షి రథోత్సవన్నికి విచ్చేసిన భక్తాధులకు 2000 మజ్జిగ ప్యాకెట్ లు పంపిణీ చేసిన:-లేపాక్షి బిజెపి నాయకులు



లేపాక్షి మండల , రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ).మహా శివరాత్రి సందర్భంగా లేపాక్షి లో జరుగు శివపార్వతుల రథోత్సవన్నికి విచ్చేసిన భక్తాదులకు తమ వంతు సేవ చేయాలనే భావనతో మజ్జిగ పంపిణీ చేసిన లేపాక్షి బిజెపినాయకులు మాజీ మండల అధ్యక్షుడు బద్రి, మండల ఉపాధ్యక్షుడు అరవింద్ లేపాక్షి ఇంచార్జి నిరుగంటి అంజినేయులు జిల్లా సోషియల్ మీడియా కన్వీనర్ బిజెపి పార్టీ ఫుల్ టైమర్ దత్తు, కే.ఎన్. నాగరాజు కొండూరు ఇంచార్జి నాగరాజు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి ని పురస్కరించుకొని డి సి కొండ శివాలయం నందు అన్నదాన కార్యక్రమం...



తుగ్గలి,మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని దిగువ చింతల కొండ గ్రామ శివర్లో వెలసిన శివాలయం నందు మహా శివరాత్రి జాగరణ ని అనంతరం శివాలయం నందు ప్రత్యేక పూజలు



నిర్వహించి,తీర్థ ప్రసాద వితరణ అనంతరం,శ్రీశైలం నుండి తిరుగుప్రయాణం లో వస్తున్న వేలాది మంది భక్తాదులకి అన్నదాన కార్యక్రమం నిరహించారు.. అన్నదాన కార్యక్రమాని డి సి కొండ గ్రామానికి చెందిన చాకలి వెంకటరాముడు కుమారుడు, శ్రీనివాసులు, శభాష్ పురం శేఖర్, డీసీ కొండ మరియు చుట్టు పక్కల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లింగమయ్య కొండపైన రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు





దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం తిమ్మాపురం గ్రామం కొండపైన లింగమయ్య స్వామికి మహాశివరాత్రి పండుగ సందర్భంగా బుధవారం రాత్రి భక్తులు శివ స్వాములు భజన కార్యక్రమాలతో జాగారం చేశారు. గురువారము లింగమయ్య కొండపైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారాలతో వాడపల్లి బాల కాశయ్య ఆర్టీసీ డ్రైవర్ నిర్వహించారు. పార్వతీదేవి రామలింగేశ్వర స్వామికి వాడపల్లి బాల కాశయ్య దంపతులు రవణమ్మ గుండారెడ్డి కాశిరామిరెడ్డి దంపతులు పంచామృత అభిషేకాలు కుంకుమార్చనలు ఆలయ పూజారి వేదమంత్రాలతో పంచాక్షరి మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిమ్మాపురం కడప రాజు పల్లి అయినముక్కుల దోర్నాల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామలింగేశ్వర స్వామికి కాయ కర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని వాడపల్లి బాల కాశయ్య ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు శివ స్వాములు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణి






కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : అమరావతి గ్రౌండ్స్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు బూత్ ఇన్చార్జ్‌లకు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి సభ్యత్వ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జ్‌లు, తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఒక్కటై ముందుకు సాగుతూ, పార్టీని మరింత బలంగా నిలబెట్టుదాం.తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.సభ్యత్వం చేసుకున్న ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేయాలని అన్నారు మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని అందరం కలిసి కనిగిరిని కనకపట్టణంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సభ్యత్వం?? పొందిన వారందరికీ కార్డులు అందేలా చూడాలని ఆయన కోరారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# భైరవకోన లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఒంగోలు పార్లమెంట్ వైసిపి ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ

కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం చంద్రశేఖరపురం మండలం అంబవరం కొత్తపల్లిలో ప్రముఖ శైవ క్షేత్రం భైరవకోనలో వేంచేసిన శ్రీ త్రిముఖ దుర్గామేశ్వరి అమ్మవారికి ఒంగోలు పార్లమెంటరీ వైసిపి ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శాలువాలతో ఆశీర్వచనాలు అందజేశారు ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటరీ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా శైవ క్షేత్రాలలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్నారని వారందరికీ స్వామి వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లున్నారు అనంతరం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరికీ అమ్మవారి దీవెనలు స్వామివారి దీవెనలు ఆశీస్సులు వారికి మెండుగా కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు అనంతరం భైరవకోనలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అన్నదాన సత్రంలో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఒంగోలు పార్లమెంటరీ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవులు భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి,రాష్ట్ర రైతు సంఘం నాయకులు సూరసాని మోహన్ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు కస్తూరి రెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం,





సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, డాక్టర్ల సంఘం అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆదినారాయణ రెడ్డి, వాలంటరీల సంఘం జిల్లా అధ్యక్షులు రసూల్, మున్సిపల్ విభాగం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రమణారెడ్డి,పిసి పల్లి జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, వివిధ విభాగాల అధ్యక్షులు నాగమణి, తమ్మినేని సుజాత, సంగటి మహేందర్ రెడ్డి, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గం ఆర్టిఐ విభాగం అధ్యక్షులు తూము వెంకటకృష్ణారెడ్డి,నాయకులు మేకల మాలి, వెలిగండ్ల మండలం జనరల్ సెక్రెటరీ గంజి రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ గొబ్బెల్ల శ్రీను, వార్డ్ కౌన్సిలర్ అరుణోదర్, వార్డ్ కౌన్సిలర్ లు పులి శ్రీనివాసంరెడ్డి, మురళి,నాయకులు బద్దెల గోపాల్ రెడ్డి, సర్పంచ్ స్వర్ణ కుమార్, మున్సిపల్ కోఆప్షన్ చింతం శీను, నాయకులు నారాయణ, దేవి రెడ్డి వెంకటస్వామి రెడ్డి, మండాది కృష్ణారెడ్డి, సాని కొమ్ము వెంకటేశ్వర రెడ్డి,పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి జడ్పిటిసి మేకల శీను పులిమి ఆదినారాయణ ఉప్పలపాడు సర్పంచి ప్రవీణ్ వైస్ ఎంపీపీ ప్రతాపరెడ్డి బసవి శేఖర్, అంజిరెడ్డి, మురార్జీ, గౌస్, ఎంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, గురు రాజా, నల్లమడుగుల సర్పంచి రాధారెడ్డి, సర్పంచి బొట్ల చిరంజీవి, సిద్దు వెంకటరెడ్డి, రామచంద్రారెడ్డి, సర్పంచ్ అంబాల చంద్రశేఖర్ రెడ్డి వేల్పుల నారాయణ, అయ్యలూరు వారి పల్లి సర్పంచ్ ముత్యాల నారాయణరెడ్డి,టియుసి జిల్లా అధ్యక్షుడు మితికల గురవయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, మర్రి రామయ్య సర్పంచ్, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, శ్రీహరి రెడ్డి, పామూరు జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బుజ్జి, హనుమంతునిపాడు మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి,పామూరు మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి, మాజీ బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సిఎస్పురం నాయకులు మేకల బాలు, పులిమి ఆదినారాయణ, బోట్ల చిరంజీవి, ఎంపీటీసీ కొండారెడ్డి, వెలిగండ్ల మండలం నాయకులు ఎలుక నారాయణ, వెంకటరామయ్య, రమణయ్య, శేఖర్,బొజ్జ వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎన్ జి ఓ ల పాత్ర కీలకం. కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్.




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవము ను పురస్కరించుకొని గురువారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని వైష్ణవి డిగ్రీ మహిళా కళాశాల నందు ప్రపంచ ఎన్ జి ఓ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయవాది,కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎన్ జి ఓ లు దేశ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని




అన్నారు.సమాజ శ్రేయస్సు కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగే సామాజిక మార్పులలో అవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు.కరోనా, తుఫాన్ వంటి విపత్తుకాలంలో స్వచ్ఛంద సంస్థల సేవలు మరువలేనివని వారి సేవలను అభినందించారు.ప్రపంచవ్యాప్తంగా సామాజిక మార్పును సాధించడంలో, సమాజాలను మెరుగుపరచడంలో ఎన్జిఓల కీలక పాత్రను గుర్తించడానికి ప్రపంచ ఎన్జిఓల దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు.నేటి యువత రేపటి నాయకులు మాత్రమే కాదని వారు నేటి మార్పుకు స్వచ్ఛందంగా నాంది పలకాలని అన్నారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించడానికి మరియు పర్యావరణాన్ని పరిరక్షించడానికి నేడు ప్రభుత్వాలు తీసుకునే చర్యలపైనే తమ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని యువత అర్థం చేసుకొని సామజిక సేవలో యువత ముందుకు రావాలని కోరారు.ఆరోగ్యం, విద్య, ప్రకృతి వ్యవసాయం, పర్యావరణం, సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన పై లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న ఎన్ జి ఓ ల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి,ఆధ్యాపక బృందం, విద్యార్థినిలు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం లో హుండీ లెక్కింపు.



కనిగిరి రిపోర్టర్ జి ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన సిఎస్పురం మండలంలోని భైరవకోనలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీ భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ సుబ్బారావు సమక్షంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. 08 /01/ 2025 నుండి 27 /02/ 2025 వరకు 2,95,361/అక్షరాల రెండు లక్షల తొంభై ఐదువేల మూడువందల అరవై ఒకటి రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వంశీకృష్ణ రెడ్డి, ముప్పాళ్ళ శ్యాంసుందర్ రాజు , ఎం పవన్ కుమార్ రాజు, ఎం. మోహన్ రాజు , ఎమ్మార్ శ్రీనివాసులు ,అర్చక బృందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు.




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుధీర్ బాబుకోరారు. అస్టర్ నారాయణద్రి హాస్పిటల్ తిరుపతి వైద్యశాలలో కె శివ శంకరయ్య అనే హార్ట్ ఆపరేషన్ నిమిత్తం స్నేహ హస్తం ఆధ్వర్యంలో దాత హిమవర్ధన్ రక్తదానం చేశారు. యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా సుధీర్ బాబు కోరారు . రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, ఇతర అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని, 18 సంవత్సరాలు నిండిన యువత రక్తదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యక రమైన జీవనం సాగించవచ్చునని అలాగే అన్నిటికంటే ముఖ్యంగా రక్తం అందించి ఒక నిండు ప్రాణం కాపాడటానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రాణదాతలు కావాలని, ప్రతిరోజు ఎంతోమంది క్షతగాత్రులు, గర్భిణీలు, రక్తహీనత ఉన్నవాళ్లు తల సేమియా పిల్లలు రక్తం కోసం ఎదురుచూస్తూ ఉండటాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము అందులో స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ భాగస్వామ్యం తో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట సభ్యులు రక్తదానం చేయడం జరుగుతుందని రక్తదానం చేసిన ప్రతి స్నేహ హస్తం కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ ఈరోజు అవసరమై సకాలంలో రక్తమందించి ప్రాణాలు కాపాడిన హిమ వర్ధన్ కు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు .

## భూమి రీ సర్వే రైతుల సమక్షంలోనే జరగాలి కలెక్టర్



దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ )ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంచిన్న గుడిపాడు గ్రామంలో భూమి రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "రైతుల సమక్షంలోనే రీ సర్వే జరిగేలా చూడాలి. నిబంధనల ప్రకారం ముందస్తుగా నోటీసులు ఇవ్వాలి" అని అధికారులను ఆదేశించారు.గ్రామంలో జరుగుతున్న రీ సర్వే విధానాన్ని పెద్ద దోర్నాల తాసిల్దార్ కిన్నెర శాంతి, డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మలతో కలెక్టర్ సమీక్షించారు. భూమి రీ సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భూమి స్వభావం, ఉపయోగం గురించి పట్టాదారులైన రైతులను కలెక్టర్ ప్రశ్నించగా, "నీటి కొరత వల్ల దిగుబడి తగ్గిపోతోంది. అందుకే భూమిని పంటల కోసం వినియోగించలేకపోతున్నాం" అని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిన్నెర శాంతి, డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ, మండల సర్వేయర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ పెండేకల్లు లో ఘనంగా శివపార్వతుల మహోత్సవం వేడుకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని ఆర్ఎస్ పెండెకల్లు లో గురువారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ను తాదూరు చంద్రశేఖర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే గురువారం సాయంత్రం శివుడు పార్వతుల పల్లకి ఊరేగింపు ఆర్ఎస్ పెండేకల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, జవలి విజయ్ కుమార్ రత్నకుమార్ , ఆలయ పూజారి, సింహమూర్తి లక్ష్మీ నరసింహ మూర్తి, శర్మ, సీమయ్య, హరినాథ్ రెడ్డి,సూరారెడ్డి, టెలి ఫోన్ గిడ్డయ్య, ఉరుకుంద, ఫోటో షేక్షావలి, రాఘవయ్య ఆచారి, జాలవాడి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల దినోత్సవం జరుపుకుందాం రండి.




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్) : మాదిగ అమరవీరుల దినోత్సవం మార్చి ఒకటో తారీకు మహా పోరాటయోధుడు అధినేత గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు మాదిగల అమరవీరుల సంస్కరణ దినోత్సవం మార్చి ఒకటో తారీకున ఉదయం 10 గంటలకి అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద కనిగిరి యందు ఏర్పాటు చేయడం జరిగినది కావున మాదిగ విద్యార్థులు మాదిగ ఉద్యోగస్తులు మాదిగ యువకులు మాదిగ పెద్దలు మాదిగ మేధావులు వికలాంగులు మాదిగ మహిళలు మరియు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు ఎమ్మార్పీఎస్ కనిగిరి ఇంచార్జి రావినూతల కోటయ్య మాదిగ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాదిగ గారు ముఖ్యంగా హాజరవుతారు కావున కనిగిరి నియోజకవర్గ నాయకులు అందరూ మార్చి ఒకటో తారీకున 10 గంటలకు అందరు హాజరు కావాల్సిందిగా కోరుచున్నాము.

## పాకల గ్రామంలో ఘనంగా మహాశివరాత్రి వేడుక శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-పాకల గ్రామంలో శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల నుండి అభిషేకము తో మొదలుపెట్టి స్వామివారి భక్తులు భక్తిశ్రద్ధలతో ఆ పరమశివుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అలాగే 10



గంటలకు శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ శాంతి కళ్యాణ్ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆ శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించారు అనంతరం స్వామి వారి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు రాత్రి 9 గంటల నుంచి పూల అలంకరణతో గ్రామోత్సవం కనులు విందుగా విద్యుత్ దీప కాంతుల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు రాత్రి 12:01 నిమిషం నుండి 12:25 నిమిషముల వరకు లింగోర్భవ అభిషేకము దేవాలయ ప్రధాన పూజారి చదలవాడ చంద్రమౌళి శర్మ జరిపించారు ఈ కార్యక్రమాలకు గ్రామంలో ఉన్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు కొనసాగించారు

## వైభవోపేతంగా శివపార్వతుల బ్రహ్మాతోత్సవం లేపాక్షి రథోత్సవంలో మారుమ్రోగిన శివనామస్మరణ పురవీధులలో రథోత్సవంలో ఊరేగిన శివపార్వతులు



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై.పోతులయ్య (శుభోదయం న్యూస్): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశశ్వర వీరభద్ర స్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవం భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. లేపాక్షి ఆలయంలో శివనామస్మరణలతో మారం రోగింది. గురువారం రథోత్సవం కు వేలాది మంది భక్తజన సందోహం తో ఉదయం 8 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ లు ఆలయ ఈవో నరసింహమూర్తి, లేపాక్షి ఆలయ అభివృద్ధి చైర్మన్ రమానందన్ ల నేతృత్వంలో అభిషేకర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవి వీరభద్ర స్వాములను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం 10 గంటలకు రథసప్రోక్షణ కార్యక్రమం సునీల్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు. 11 గంటలకు దవ ఉత్సవం కార్యక్రమం. జరిగింది.మధ్యాహ్నం 12 గంటలకు





శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు రామానందన్ పూజల నిర్వహించారు. పన్నెండున్నర గంటలకు ఉపవాస దీక్షతో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా బ్రహ్మరథం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.ప్రత్యేక పూజలు అనంతరం శివపార్వతుల బ్రహ్మరథోత్సవం నంది విగ్రహం వరకు కొనసాగింది.సాయంత్రం ఐదున్నర గంటలకు బ్రహ్మ రథోత్సవం భజన మందిరం నుండి కింది బస్టాండ్ వరకు తీసుకువచ్చారు. సాయంత్రం ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదినారాయణ, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, టిడిపి బీసీ నాయకులు దుర్గా నవీన్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ,టిడిపి మండల కన్వీన జయప్ప, నాయకులు ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్ , కిష్టప్ప, వీరశేఖర్,జనసేన ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, లోకేష్, బిజెపి మండల అధ్యక్షుడు నరసింహామూర్తి, వైకాపా నాయకులు వేణు రెడ్డి,మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, వైస్ ఎంపీపీ ఆంజినరెడ్డి, కో-ఆప్షన్ బషీర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సిపిఐ నాయకులు శివప్ప, నారాయణరెడ్డి, గోవింద్ రెడ్డిలు పార్టీల నాయకులు కార్యకర్తలు, వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు

## లేపాక్షి బ్రహ్మోత్సవాలలో అన్నదాన కార్యక్రమాలు



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో వై .పోతులయ్య (శుభోదయం న్యూస్ ): మహాశివరాత్రి సందర్భంగా లేపాక్షి లో జరిగిన శ్రీదుర్గవీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రథోత్సవం పురవీధులలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తుల శివనామస్మరణతో లేపాక్షి మారుమోగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు భోజన సౌకర్యం కల్పించుటకు అనేకమంది దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ తన తండ్రి మల్లన్న గారి వెంకటరమణప్ప జ్ఞాపకం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, టిడిపి బీసీ నాయకులు హిందూపురం 9వ వార్డు కౌన్సిలర్ విపి మంజుల భర్త దుర్గనవీన్, పరిగి మండల టిడిపి కన్వీనర్ గోవింద్ రెడ్డి తదితరులు



ప్రారంభించారు, ఆలయం ముందు భాగంలో జగదీష్ మిత్రబృందం దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ మిత్ర బృందం బసవ, రామాంజి, సంగమేష్ ,బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. జనసైనికులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హిందూపురం జనసేన ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం జనసైనికులు హనుమంతు,చంద్ర త్రినేత్ర లక్ష్మీనారాయణ, సతీష్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల సీనియర్ నాయకులు లోకేష్, బిజెపి మండల అధ్యక్షులు బాలాజీ గౌడ్, నరేష్ ,మల్లికార్జున, చంద్రశేఖర్ సురేష్, రాజు, హిందూపురం రూరల్, పట్టణ అధ్యక్షులు, చక్రి, కొల్లగుంట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి ఆలయంలో "మహాశివరాత్రి" బ్రహ్మోత్సవా లు.





లేపాక్షి మండల,రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ )నేడు లేపాక్షిలో రథోత్సవం సందర్భంగా.. శ్రీ దుర్గా వీరభద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైసిపి నాయకులు "గుడ్డంపల్లి వేణు రెడ్డి.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేణు రెడ్డి ని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారుఅనంతరం ఆలయ ఈవో వేణు రెడ్డి ని శాలువాతో సత్కరించారుమండల కన్వీనర్ సయ్యద్ నిసార్, బషీర్ మరియు వారి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ, చల్లని త్రాగు నీరు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం లేపాక్షి ఎంపిటిసి కిషన్, చలపతి వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేసిన వేణు రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, వైస్ ఎంపీపీ ఆంజిన రెడ్డి, కో-ఆప్షన్ బషీర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, నాయకులు మల్లన్న, భైరాపురం రవి, మానేంపల్లి రామాంజినేయులు, కోడిపల్లి రమేష్ రెడ్డి, వైస్ సర్పంచ్ చంద్రా, భాస్కర్ రెడ్డి, కొండూరు రామకృష్ణా రెడ్డి, నరసింహులు, నాయనపల్లి తిప్పన్న, రామాంజి, రుద్రప్ప, నరసింహులు, శ్యాంప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు రామచంద్ర, నాగరాజు, మహేష్ గౌడ్, లేపాక్షి మైనారిటీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# లేపాక్షి లో కన్నుల పండువగా శివ పార్వతుల బ్రహ్మ రథోత్సవం.



లేపాక్షి మండలం, రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ )మహాశివరాత్రి సందర్భంగా లేపాక్షి లో జరిగిన శ్రీదుర్గవీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రథోత్సవం పురవీధులలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తుల శివనామస్మరణతో లేపాక్షి మారుమోగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు భోజన సౌకర్యం కల్పించుటకు అనేకమంది దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ తన తండ్రి మల్లన్న గారి వెంకటరమణప్ప జ్ఞాపకం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, టిడిపి బీసీ నాయకులు హిందూపురం 9వ వార్డు కౌన్సిలర్ విపి మంజుల భర్త దుర్గనవీన్, పరిగి మండల టిడిపి కన్వీనర్ గోవింద్ రెడ్డి తదితరులు ప్రారంభించారు, ఆలయం ముందు భాగంలో జగదీష్ మిత్రబృందం దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ మిత్ర బృందం బసవ, రామాంజి, సంగమేష్ ,బాలాజీ, తదితరులు పాల్గొన్నారు. జనసైనికులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హిందూపురం జనసేన ఇన్చార్జ్ ఆకుల ఉమేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం జనసైనికులు గౌరు గాని పల్లి హనుమంతు,చంద్ర త్రినేత్ర,మద్దిపి లక్ష్మీనారాయణ, సతీష్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల సీనియర్ నాయకులు లోకేష్, బిజెపి మండల అధ్యక్షులు నరసింహామూర్తి ,జనసేన మండల అధ్యక్షులు బాలాజీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జీలుగుమిల్లిలో పోలింగ్ ప్రశాంతం



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఎమ్మెల్సీ పట్టభద్రులు పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 473 ఓటర్లు ఉండగా వారిలో 329 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 70% ఓటింగ్ నమోదయింది. జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు తన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈయన వెంట మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము, మాజీ జడ్పిటిసి బాసిన రాజబాబు ఉన్నారు.

## సిరిపూర్ లో గాండ్ల కులస్థుల మహా అన్నదానం





బీర్కూర్, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రానికి చెందిన గాండ్ల కులస్తులు శివరాత్రి సందర్భంగా దొంగ్లీ మండలానికి చెందిన సిరిపూర్ గ్రామం లో బసవన్న శివాలయం లో ప్రత్యేక పూజలు అన్నపూజ, ఆకుల పూజ, అభిషేకం నిర్వహించారు అనంతరం సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంగం అధ్యక్షులు సంతోష్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పవన్, లక్ష్మణ్,రమేష్, శ్రీధర్,గంగాధర్,సాయికృష్ణ, హరీష్,సందీప్,రామకృష్ణ కులస్తులు పాల్గొన్నారు

# బీర్కూర్ లో భారీ అగ్నిప్రమాదం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ లోని గాండ్ల సంఘం వెనకాల భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఇండ్లు దగ్ధం. పండగ పూట తీవ్ర విషాదం చోటు చేసుకుంది అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు.వివరాల్లోకి వెళ్తే బీర్కూర్ పట్టణానికి చెందిన పిడుగు శంతవ్వ, సాయవ్వ, గంగామని లు తమ ఇళ్ళకు తలలు వేసి కాలనీ లో ఉన్న శివాలయానికి వెళ్లిన కొద్దిసేపటికి ఇంట్లో నుండి దట్టమైన పొగలు వస్తున్నట్టు తెలుసుకున్న వీళ్ళు వెళ్లి చేసే సరికి భారీగా పొగలు మంటలు ఎగిసిపడడంతో కాలనీవాసులు ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేయగా హుటాహుటిన చేరుకున్న ఫైర్ ఇంజన్ మంటలను అదుపులోకి తెచ్చారు పూర్తిగా దగ్ధమై విలువైన వస్తువులు ధాన్యం దూస్తువులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి తమకు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కత్బుల్లాపూర్, శుభోదయం న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా ఈరోజు నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వెలిసినటువంటి శివలింగానికి ఆలయ కమిటీ వాసుల ఆహ్వాన మేరకు ప్రత్యేక పూజలు నిర్వాహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరి అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రీతని శ్రీను, %చీవీజ% అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సజావుగా ముగిసిన పోలింగ్
# 94.31 శాతంగా పోలింగ్ నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : జిల్లాలో (94.31) శాతంగా పోలింగ్ నమోదైందని లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం (12) పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ కేంద్రం నంబర్ 5 - ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, జనగామలో (94.13) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 6 - జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో (89.29) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 7 - జెడ్పీపీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో



(98.08) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 8 - జెడ్పీపీఎస్ఎస్, కొడకండ్లలో (96.88) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 9 - జెడ్పీపీఎస్ఎస్, తరిగొప్పులలో (వంద) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 10 - జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జాఫర్గడ్ లో (వంద) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 11 - జెడ్పీపీఎస్ఎస్, బచ్చన్నపేటలో (87.14) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 12 - జెడ్పీపీఎస్ఎస్ (బాలికల), ఘనపూర్ (స్టేషన్)లో (98.51) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 13 - జెడ్పీపీఎస్ఎస్, ఈస్ట్ నర్మేటలో (96.77) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 14 - జెడ్పీపీఎస్ఎస్, రఘునాథపల్లిలో (97.87) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 15 - జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురంలో (93.62) శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 16 - జెడ్పీపీఎస్ఎస్, చిల్పూర్ లో (93.75) శాతంగా పోలింగ్ నమోదైందని కలెక్టర్ వివరించారు. ఈ మేరకు జిల్లాలో మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు (1,002)కు గాను (945) మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. అలాగే పురుష ఓటర్లు (614)కు గాను (584) మంది, మహిళా ఓటర్లు (388)కి గాను (361) మంది తమ ఓటును సద్వినియోగించుకున్నారన్నారు. ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రం నంబర్ 5 - ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, జనగామ పరిధిలో పురుష ఓటర్లు (307), మహిళా ఓటర్లు (204)తో మొత్తం (511) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (291), మహిళా ఓటర్లు (190)తో మొత్తం (481) మంది ఓటర్లు తమ ఓటు తమ ఓటును ఉపయోగించుకున్నారన్నారు. పోలింగ్ కేంద్రం నంబర్ 6 - జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో పరిధిలో పురుష ఓటర్లు (46), మహిళా ఓటర్లు 38తో మొత్తం (84) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (44), మహిళా ఓటర్లు (31)తో మొత్తం (75) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 7 - జెడ్పీపీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో పరిధిలో పురుష ఓటర్లు (34), మహిళా ఓటర్లు (18)తో మొత్తం (52) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (33), మహిళా ఓటర్లు (18)తో మొత్తం (51) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 8 - జెడ్పీపీఎస్ఎస్, కొడకండ్లలో పరిధిలో పురుష ఓటర్లు (20), మహిళా ఓటర్లు (12)తో మొత్తం (32) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (20), మహిళా ఓటర్లు (11)తో మొత్తం (31) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 9 - జెడ్పీపీఎస్ఎస్, తరిగొప్పులలో పరిధిలో పురుష ఓటర్లు (8), మహిళా ఓటర్లు (8)తో మొత్తం (16) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (8), మహిళా ఓటర్లు (8)తో మొత్తం (16) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 10 - జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జాఫర్గడ్ పరిధిలో పురుష ఓటర్లు (13), మహిళా ఓటర్లు (16)తో మొత్తం (29) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (13), మహిళా ఓటర్లు (16)తో మొత్తం (29) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 11 - జెడ్పీపీఎస్ఎస్, బచ్చన్నపేట పరిధిలో పురుష ఓటర్లు (43), మహిళా ఓటర్లు (27)తో మొత్తం (70) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (39), మహిళా ఓటర్లు (22)తో మొత్తం (61) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 12 - జెడ్పీపీఎస్ఎస్ (బాలికల), ఘనపూర్ (స్టేషన్) పరిధిలో పురుష ఓటర్లు (45), మహిళా ఓటర్లు (22)తో మొత్తం (67) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (44), మహిళా ఓటర్లు (22)తో మొత్తం (66) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 13 - జెడ్పీపీఎస్-ఎస్, ఈస్ట్ నర్మేట పరిధిలో పురుష ఓటర్లు (25), మహిళా ఓటర్లు (6)తో మొత్తం (31) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (24), మహిళా ఓటర్లు (6)తో మొత్తం (30) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 14 - జెడ్పీపీఎస్ఎస్, రఘునాథపల్లిలో పరిధిలో పురుష ఓటర్లు (30), మహిళా ఓటర్లు (17)తో మొత్తం (47) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (29), మహిళా ఓటర్లు (17)తో మొత్తం (46) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 15 - జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురం పరిధిలో పురుష ఓటర్లు (32), మహిళా ఓటర్లు (15)తో మొత్తం (47) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (29), మహిళా ఓటర్లు (15)తో మొత్తం (44) మంది ఓటర్లు.. పోలింగ్ కేంద్రం నంబర్ 16 - జెడ్పీపీఎస్ఎస్, చిల్పూర్ పరిధిలో పురుష ఓటర్లు (11), మహిళా ఓటర్లు (5)తో మొత్తం (16) మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు (10), మహిళా ఓటర్లు (5)తో మొత్తం (15) మంది ఓటర్లు తమ ఓటును వేశార కేంద్రాల కు కేటాయించి న నాలుగు రూట్ ల నుండి పోలైన ఓట్ల పోలింగ్ బాక్స్ లతో సిబ్బంది నల్గొండలోని రిసెప్షన్ కేంద్రానికి తరలి వెళ్లారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శ
## బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పండుగ సునీల్ తలకు తీవ్రమైన గాయం కావడంతో హైదరాబాదులోనూ ప్రవేంట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈ విషయం తెలుసుకున్న లక్ష్మణరావు గారు కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు యువత హెల్మెట్లు ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని కోరారు రాత్రి వేళలో తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని ప్రజలను కోరారు తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిల్చవద్దని కోరారు. ఆయన వెంట ప్రదిప్ బాబు మరియు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ బీసీ సంక్షేమ సంఘ నూతన మండల కమిటీ ఎన్నిక




మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి చెందిన నక్క యాకయ్య గౌడుకు బీసీ సంక్షేమ సంఘము మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసిన ములుగు జిల్లా అధ్యక్షులు పత్తిపాక రాము వర్మ ఉపాధ్యక్షులుగా తోట అశోక్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా చిప్ప రోహిత్ కుమార్ కోశాధికారిగా పూజారి సతీష్ ప్రచార కార్యదర్శిగా కుదురుపాక చిట్టిబాబు గౌరవసలహాదారుడిగా బండపల్లి రవీందర్ గౌడ్ కమిటీ సభ్యులుగా బట్ట నరసింహారావు కట్టుకోజు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాపై నమ్మకంతో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ తీరును
## పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం నియోజకవర్గంలో గురువారం రోజున పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని, రామగుండము, పెద్దంపేట్, బసంత్ నగర్, పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి కొరకు
## రామగుండం నియోజకవర్గం పోలింగ్ స్టేషన్లను
## సందర్శించిన బిజెపి నాయకులు




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా బిజెపి పార్టీ అభ్యర్థి కొరకు బిజెపి నాయకులు గోమాస శ్రీనివాస్ సోమారపు లావణ్య, కాజీపేట శివాజీ, సోమరపు అరుణ్ కుమార్, ఆంజనేయులు, నాలుగు పోలింగ్ స్టేషన్స్ 11 బూతులలో రామగుండం అంతర్గాం, పాలకుర్తి, గోదావరిఖనిలో పోలింగ్ బూత్ స్టేషన్ లకి విజిటింగ్ చేయడం జరిగింది ఇందులో



భాగంగా పోలింగ్ స్టేషన్ లో సందర్శించి ఓట్లు వేసేటువంటి వారికి ఎలాంటి ఇబ్బందులు పడుతున్న కార్యకర్తలు దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ఓటింగ్ శాతాన్ని బిజెపి పార్టీకి ఓటు వేయాలని ప్రతి ఒక్క ఓటరిని కోరడం జరిగింది. అనంతరం ప్రతి ఓటర్లకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, కాజీపేట శివాజీ, సోమారపు లావణ్య అరుణ్ కుమార్, సంజీవ్ రెడ్డి డీటీ అధ్యక్షుడు పెద్దపల్లి రవీందర్, అంతర్గాం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం లో పోలీస్ పాలన నడుస్తోంది
## రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా
## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం లో ప్రజాపాలన కాదు పోలీస్ పాలన సాగుతోందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు నాంతాబాద్ కిరణ్ జీ పట్ల సీఐ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ బార్ అసోసియేషన్ పిలుపుమేరకు న్యాయవాదులు విధులను బహిష్కరించాగా వారికి రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లో పోలీస్ రాజ్యం నడుస్తోందని అంతర్గాం ఎస్సై బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను పార్థి మారకపోతే కేసులు పెడుతూ బెదిరిస్తున్నడని, ఇక్కడ గోదావరిఖని వన్ టౌన్ సిఐ కి దొంగలను పట్టుకోవడంలో శ్రద్ధ లేదని గంజాయిని నియత్రించడం లేదని, ఇక్కడ మర్డర్ల జరుగుతుంటే



వాళ్లని పట్టుకోవడం చేతకావడం లేదని విమర్శించారు. ఒక కేసు విషయానికి పోలీస్ స్టేషన్ వెళ్లిన న్యాయవాది కిరణ్ జీ పట్ల సీఐ దురుసుగా ప్రవర్తిస్తూ కనీస గౌరవం లేకుండా దూషించడం సరైనది కాదన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మురళిధర్, రాకం వేణు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జనాభా పెరుగుదల మరియు
## ఆర్థికాభివృద్ధిపై సానుకూల ప్రభావాలు



హైదరాబాద్, శుభోదయం న్యూస్ : జనాభా పెరుగుదల ఆర్థికాభివృద్ధిపై సానుకూల మరియు ప్రతికూల ప్రభావాలను తప్పకుండ కలిగి ఉంటుంది. ఈ వ్యాసం ద్వారా మేము ప్రధానంగా జనాభా పెరుగుదల యొక్క సానుకూల ప్రభావాలను గురుంచి మరియు , ఒక దెస ఆర్థిక వృద్ధిని ఎలా ప్రోత్సహించగలదో విపులకరిస్తాము వివిధ సానుకూల ప్రభావాలు లో ముందుగా శ్రమశక్తి విస్తరణ గురుంచి చెప్పుకోవచ్చు . పెరుగుతున్న జనాభా శ్రమశక్తిని విస్తరించగలదు, ఇది ఉత్పాదకత మరియు ఆర్థిక ఉత్పత్తిని పెంచగలదు. యువజన జనాభా అధికంగా ఉండటం వల్ల శ్రమశక్తి మైర్యు సృజనాత్మకత పెరుగుతుంది, ఇది ఒక దేశ ఆర్థిక వృద్ధికి ఎంతో దోహదం చేస్తుంది. ఎక్కువ జనాభా వల్ల వస్తువులు మరియు సేవలకు పెద్ద మార్కెట్లు సృష్టించగలదు, ఇది డిమాండ్ మరియు ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. వినియోగదారుల అవసరాలు పెరుగుదల వల్ల వ్యాపారాలు విస్తరించడానికి మరియు కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి ప్రోత్సాహం లభిస్తుంది.జనాభా నూతన ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించగలదు, ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. వివిధ నైపుణ్యాలు మరియు ఆలోచనలు ఉన్న జనాభా సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను అందించగలదు. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అనేది పని చేసే వయస్సు జనాభా ఆధారపడే వారికి సంబంధించి ఎక్కువగా ఉన్నప్పుడు సంభవిస్తుంది, ఇది ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది.పెరుగుతున్న జనాభా



వల్ల పన్ను ఆదాయం పెరుగుతుంది, ఇది ప్రభుత్వానికి మరింత వనరులను అందిస్తుంది. ఈ వనరులు విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు మౌలిక సదుపాయాల వంటి ప్రాజెక్టులకు ఉపయోగపడతాయి. అయితే, ఈ సానుకూల ప్రభావాలను పొందడానికి సమర్థవంతమైన విధానాలు మరియు పెట్టుబడులు అవసరం.శ్రమశక్తి యొక్క నాణ్యతను మెరుగుపరచడానికి మరియు జనాభా ఆర్థిక వృద్ధికి దోహదం చేయడానికి విద్య మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు ఎంతో అవసరం. ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించటం ద్వారా కొత్త ఆలోచనలు మరియు వ్యాపారాలను ప్రోత్సహించడానికి పరిశోధన మరియు అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టండి. ఒక దేశం యొక్క జనాభా వయస్సు లో మార్పు కారణంగా దేశం యొక్క ఆర్థిక వృద్ధి వేగవంతమైతే డెమోగ్రాఫిక్ డివిడెండ్ అంటారు. పని చేసే వయస్సు జనాభా నాన్-వర్కింగ్-వయస్సు జనాభా కంటే ఎక్కువగా ఉన్నప్పుడు ఇది జరుగుతుంది. డెమోగ్రాఫిక్ డివిడెండ్ను యువజన జనాభాను ఉపయోగించుకోవడానికి తగిన ఉద్యోగ అవకాశాలు మరియు శిక్షణ కార్యక్రమాల ధ్వారా ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. ఈ అధ్యయనం జనాభా పెరుగుదల యొక్క సానుకూల ప్రభావాలను అర్థం చేసుకోవడం మరియు వాటిని ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించాము. . సమర్థవంతమైన విధానాలు మరియు పెట్టుబడుల ద్వారా, దేశాలు జనాభా పెరుగుదల యొక్క ప్రయోజనాలను పొందగలవు మరియు దీర్ఘకాలిక ఆర్థిక సంపదను సాధించగలవు. వ్యాసరచయితలు : డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ మరియు డాక్టర్ ఎస్ తులసి రామ్, అధ్యాపకులు - చైతన్య భారతి సాంకేతిక విజ్ఞాన సంస్థ, హైదరాబాద్.

## రానున్న వేసవి కాలంలో రామగుండం
## నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు
## తలెత్తకుండా ముందస్తు చర్యలను స్వయంగా
## ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) గత పాలకుల అసమర్థ నిర్ణయాల వల్ల వేసవి కాలం రాకముందే రామగుండం నియోజకవర్గంలోని గోదావరి నదిలో నీరు లేక దాదాపుగా పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఏర్పడిన తరుణంలో ఈరోజు మధ్యాహ్నం రామగుండం



అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి సంస్థ సహకారంతో గోదావరి నదిలో ప్రొక్లైన్ ను స్వయంగా నడిపి ఇసుక మేటలు తోడి పనులను ప్రారంభించి సంబంధిత అధికారులకు అవసరమగు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే గారి తో పాటు సింగరేణి సంస్థ ఆర్జి-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## బీర్కూర్ మండలం లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం లో ప్రశాంతం గా ముగిసిన పోలింగ్.మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం లో పట్టభద్రుల ఎంఎల్సీ స్థానానికి మొత్తం 298 ఓట్లు నమోదు కాగా మహిళా ఓట్లు 84 పురుష 214 ఓట్లు నమోదు కాగా 85.6% పోలింగ్ అయినట్టు అధికారులు తెలిపారు ఉపాధ్యాయ ఎంఎల్సీ 37 ఓట్లు ఉండగా పురుషులు ల ఓట్లు 28 నమోదు కాగా మహిళా ఓట్లు 9 నమోదు కాగా 100% పోలింగ్ నమోదు అయిందని అధికారులు తెలిపారు.

## తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్, మరియు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్..



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,( శుభోదయం న్యూస్): సికింద్రాబాద్ నియోజకవర్గం, తార్నాక డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎందుకంటే స్థానికుడ్ని నేను ఎన్నికల్లో ఓడిపోయిన కూడా నియోజకవర్గంలోనే ప్రజాక్షేత్రంలోనే ఉన్నాను. ఎలాంటి సమస్యలు ఉన్నా అవి పట్టించుకునే కేవలం స్థానికులకు మాత్రమే ఉంటుంది. 70 సంవత్సరాల చరిత్రలో స్థానికుడికి కేటాయించినందుకు సికింద్రాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగు పెడుతుంది. ఎన్ని సంవత్సరాలు




చరిత్రలో బయట వాళ్లే మాత్రమే ఎమ్మెల్యేలు అయ్యారు. వాళ్లు వచ్చి వెళ్ళిపోయారు తప్పితే, సమస్యల పరిష్కారంలో వెనుకబడి ఉన్నారు. ఎందుకంటే వాళ్లు స్థానికులు కారు కాబట్టి వాళ్లకు ప్రజల బాగోగుల మీద శ్రద్ధ ఉండదు. తను ఓడిపోయిన కూడా నియోజకవర్గ అభివృద్ధిలో తార్నాక డివిజన్ కు తన కోటాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 8 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేశారు. అంటే ఓడిపోయిన కూడా ఒక ఎమ్మెల్యే దీటుగా అభివృద్ధిలో ముందున్నాము అన్నారు. కనుక ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆదం సృజన్ కుమార్, శ్రీరామ్ శివకుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అమర్నాథ్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బ్రహ్మజీ, దొమ్మాటి శివకుమార్, సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్, అనిరుద్, శ్రీనివాస్, శశాంక్, దొమ్మాటి నాగమణి, సేవాదళ్ రామలీల, బూత్ స్థాయి కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శుభోదయం

సంపాదకీయం

# దీనావస్థలో యూరప్ దేశాలు

## (విశ్లేషణ)

కళ్లముందు ప్రమాదకర సంకేతాలు కనబడుతున్నా అమెరికాను గుడ్డిగా అనుసరిస్తూ పోవటం అలవాటు చేసుకున్న యూరప్‌కి డోనాల్డ్ ట్రంప్ ఏలుబడి మొదలయ్యాక వరస షాక్‌లు తప్పడం లేదు. గతవారం జర్మనీలో జరిగిన మ్యూనిక్ భద్రతా సదస్సుకొచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'వాక్ స్వాతంత్ర్యానికీ, ప్రజాస్వామ్యానికీ మీవల్లే ముప్పు ముంచుకొస్తున్నద'ని యూరప్ దేశాలపై విరుచుకుపడ్డారు. దాన్నుంచి తేరుకోకముందే ఆ దేశాల ప్రమేయం లేకుండా ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదలపై రష్యాతో సౌదీ అరేబియాలోని రియాద్‌లో అమెరికా భేటీ అయింది. యూరప్ వరకూ ఎందుకు... రష్యాతో రెండేళ్లుగా సాగుతున్న యుద్ధంలో శిథిలావస్థకు చేరిన ఉక్రె యిన్‌నే ఆ చర్చలకు ఆహ్వానించలేదు. యుద్ధం ఆపడానికి అవకాశాలున్నాయా, ఆ విషయంలో తొలి అడుగువేయటం అసలు సాధ్యమేనా అనే అంశాలను నిర్ధారించుకోవటానికే రియాద్ సమా వేశం జరిగిందని అమెరికా విదేశాంగశాఖ సంజాయిషీ ఇస్తున్నా దాని వ్యవహారశైలి యూరప్ దేశా లకు మింగుడు పడటం లేదు. ఆ విషయంలో నిజంగా చిత్తశుద్ధి వుంటే రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడటానికి ముందు ట్రంప్ యూరప్ దేశాల అధినేతలను సంప్రదించేవారు. దాదాపు ఎనభైయ్యేళ్లుగా యూరప్ దేశాలన్నీ అమెరికా అడుగుజాడల్లో నడిచాయి. రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ సైన్యాన్ని మట్టికరిపించిన సోవియెట్ సేనలు తూర్పు యూరప్ దేశాల తర్వాత తమవైపే చొచ్చుకొస్తాయని, తాము బలికావటం ఖాయమని పశ్చిమ యూరప్ దేశాలు వణికిపోయాయి. నాటి అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ దీన్ని చక్కగా వినియోగించుకుని ఉత్తర అమెరికా ఖండంలో తన పొరుగు దేశమైన కెనడాను కలుపుకొని పశ్చిమ యూరప్ దేశాలతో జత కట్టి పటిష్ఠమైన సైనిక కూటమి నాటోకు అంకురార్పణ చేశారు. అమెరికా%–%సోవియెట్‌ల మధ్య సాగే పోటీలో యూరప్ దేశాలు అవసరం లేకున్నా తలదూర్చాయి. ఆర్థికవ్యవస్థలు అనుమతించక పోయినా తమ తమ జీడీపీల్లో రెండు శాతం నాటో కోసం వ్యయం చేశాయి. యూరప్ భూభాగంలో అణ్వాయుధాల మోహరింపు, యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలు, మారణాయుధాలు జోరందుకున్నాయి. యూరప్ దేశాలకు ఆనాటి సోవియెట్ నుంచి లేదా ప్రస్తుత రష్యా నుంచి ఎన్నడూ ముప్పు కలగలేదుగానీ... నాటోవల్ల లిబియా, సిరియా, అఫ్గానిస్తాన్, సూడాన్, సోమాలియా తది తర దేశాలు అస్థిరత్వంలోకి జారుకుని ఉగ్రవాదం వేళ్లూనుకుంది. సిరియావంటి దేశాల్లో ప్రభుత్వా లను కూలదోసేందుకు విచ్చలవిడిగా ఆయుధాలందించటంవల్ల ఐసిస్ అనే భయంకర ఉగ్రవాద సంస్థ ఆవిర్భవించింది. ఉక్రెయిన్ దురాక్రమణకు రష్యాను రెచ్చగొట్టింది కూడా యూరప్ దేశాలే. 2013లో అమెరికా ప్రోద్భలంతో ఉక్రెయిన్‌తో ఆర్థిక ఒప్పందం కుదుర్చుకోవటంతోపాటు ఐఎంఎఫ్ రుణం పొందేందుకు సహకరించింది ఈయూ దేశాల కూటమే. అయితే ఐఎంఎఫ్ కఠిన షరతులను తిరస్కరించి రష్యా ఇచ్చే 1,500 కోట్ల డాలర్ల రుణం తీసుకోవటానికి అప్పటి ఉక్రెయిన్ అధ్యక్షుడు విక్టర్ యనుకోవిచ్ నిర్ణయించటంతో దేశంలో ప్రజా ఉద్యమం పేరిట తిరుగుబాటుకు అంకు రార్పణచేసి అస్థిరపరచటంలో అమెరికా, ఈయూల పాత్ర వుంది. ఈ పరిణామాలే పుతిన్‌ను క్రిమియా ఆక్రమణకు పురిగొల్పాయి. ఎన్నికల్లో చట్టబద్ధంగా గెలిచిన యనుకోవిచ్‌ను ఈ వంక చూపి 2019లో కూలదోసి, సినీ నటుడు జెలెన్‌స్కీని అధ్యక్ష పీఠంపై కూర్చోబెట్టడం, పర్యవసానంగా మూడేళ్లక్రితం పుతిన్ ఉక్రెయిన్‌పై దండెత్తటం వర్తమాన చరిత్ర. యుద్ధంపై తమ ప్రమేయం లేని చర్చల్ని గుర్తించబోనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. యూరప్ దేశాలకు కనీసం ఆ మాత్రం ధైర్యం కూడా లేదు. తాజా పరిణామాల నేప థ్యంలో ఏం చేయాలో చర్చించటానికి ఫ్రాన్స్ చొరవతో సోమవారం పారిస్‌లో జరిగిన అత్యవసర భేటీకి అరడజను దేశాలు హాజరయ్యాయి. అవి కూడా కింకర్తవ్య విచికిత్సలో పడ్డాయి. ఉక్రెయిన్‌కు శాంతి సేనలను పంపటానికి తాను సిద్ధమని ప్రకటించిన బ్రిటన్... ఆ వెంటనే 'అమెరికా అందుకు అనుమతిస్తేనే' అని ముక్తాయించింది. ఈలోగా జర్మనీ, పోలాండ్, స్పెయిన్‌లు దాన్ని అసందర్భ ప్రతిపాదనగా కొట్టిపారేశాయి. అమెరికా తాజా వైఖరితో యూరప్ స్వీయరక్షణ కోసం సొంతంగా సైన్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న ప్రతిపాదనపై సైతం అనుకూల స్వరాలు వినబడటంలేదు.ట్రంప్ ఆగమనం తర్వాత అమెరికాతో యూరప్ దేశాల సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్న అభిప్రాయం అందరిలో ఏర్పడింది. దీనికితోడు ట్రంప్ అనుచరగణం యూరప్‌లో తీవ్ర మితవాద పక్షాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారన్న అభిప్రాయం వివిధ దేశాధినేతలకు ఉంది. ట్రంప్ వైఖరి ఎలా వుంటుందన్న అంశంలో ఆయన తొలి ఏలుబడిలో యూరప్ దేశాలకు తగి నంత అవగాహన వచ్చింది. కానీ దశాబ్దాల తరబడి అమెరికా అనుసరిస్తున్న విధానాలను రెండో దఫాలో మెరుపువేగంతో ఆయన తిరగరాస్తారని ఆ దేశాలు ఊహించలేదు. ఈసారి ట్రంప్ వెనకున్న ఎలాన్ మస్క్, స్టీవ్ బానన్, మార్కో రుబియో తదితరులతోపాటు సమర్థుడైన దూతగా పేరున్న విట్‌కాఫ్‌లే అందుకు కారణం కావొచ్చు. పర్యవసానంగా ట్రంప్ రంగప్రవేశం చేసి నెల తిరగకుండానే యూరప్ దేశాలకు ప్రపంచం తలకిందులైన భావన కలిగింది. స్వతంత్రంగా ఎదగటానికి ప్రయత్నించక కీలుబొమ్మల్లా వ్యవహరించిన ఆ దేశాలు ఇప్పటికైనా వివేకం తెచ్చుకోవాలి. సొంత ఆలోచనతో, స్వీయప్రయోజనాల కోసం పనిచేయటం నేర్చుకోవాలి. రోజులు ఎప్పుడూ ఒకేలా వుండవని గ్రహించాలి.

# ఏపీకి టెస్లా.. ప్రపంచ కుభేరుడికి ఆఫర్లే.. ఆఫర్లు..

:ప్రపంచ కుభేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన ఈవీ కార్ల కంపెనీ టెస్లా కోసం దేశంలో పలు రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. ఇప్పటికే ఢిల్లీ, ముంబైల్లో కొన్ని స్థలాలు చూసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ స్థలాలు అవుట్ లెట్ల కోసమేనంటూ టెస్లా ప్రతినిధులు చెబుతున్నారు. మరోవైపు భారత మార్కెట్లోకి ప్రవేశానికి సిద్ధమవుతున్న సంస్థ ఇప్పటికే నియామకాల ప్రక్రియ మొదలు పెట్టింది. దీంతో టెస్లా కంపెనీ ప్లాంట్ ను దక్కించుకునేందుకు పలు రాష్ట్రాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాలు గుజరాత్, మహారాష్ట్ర చురుగ్గా పావులు కదుపుతుండగా, టెస్లాను ఏపీకి రప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ ద్వారా ఓ సారి టెస్లా ప్రతినిధులతో చర్చించిన ఏపీ ప్రభుత్వం.. ఈవీ కార్ల కంపెనీ స్థాపనకు ఏపీ అనుకూలంగా ఉంటుందని తాజాగా మరో లేఖ రాసింది. అంతేకాకుండా ఆ సంస్థను ఏపీకి రప్పించేందుకు భారీ ఆఫర్లు ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అమెరికాకు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా. ప్రస్తుతం అమెరికా నుంచే ఈ కార్లు దిగుమతు అవుతున్నాయి. అయితే దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉండటం వల్ల టెస్లా కార్ల ధర ఎక్కువగా ఉంటోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం భారత్ లో అధిక దిగుమతి సుంకాలు వల్ల తమ ఉత్పత్తులు అమ్ముకోలేకపోతున్నామని ఇటీవల ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇక కార్ల మార్కెట్ కు దేశంలో ఎక్కువ అవకాశాలు ఉండటంతో స్థానికంగా పరిశ్రమ స్థాపించి ఉత్పత్తి చేస్తే భారత మార్కెట్లో పుంజుకోవచ్చని టెస్లా భావిస్తోంది. దీంతో దేశంలో ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలిస్తోంది. అయితే టెస్లా పరిశ్రమ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉన్నందున దేశంలో పలు రాష్ట్రాలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి. టెస్లాను తమ రాష్ట్రాల్లో ఏర్పాటు చేస్తే అన్ని వనరులు సమకూరుస్తామని మహారాష్ట్ర, గుజరాత్ ప్రభుత్వాలు ఒత్తిడి చేస్తున్నట్లు పారిశ్రామిక వర్గాల్లో టాక్ నడుస్తోంది. అయితే ఈ రెండు రాష్ట్రాలను వెనక్కి నెట్టేస్తూ ఏపీ ఈ రేసులోకి దూసుకొచ్చిందని చెబుతున్నారు. టెస్లా యాజమాన్యాన్ని టెంప్ట్ చేసేలా ఏపీ ప్రభుత్వం పలు ఆఫర్లు ఇస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా అమెరికా నుంచి దిగుమతుల కోసం టెస్లాకు ఏకంగా ఓ పోర్టు అప్పగిస్తామని ప్రతిపాదించినట్లు ప్రచారం జరుగుతోంది. టెస్లా ప్లాంట్ ను రాష్ట్రానికి తెచ్చేందుకు గత ఏడాది నుంచే ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెబుతున్నారు. గత అక్టోబరులో అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్ టెస్లా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ తనేజాతో సమావేశమయ్యారని గుర్తు చేస్తున్నారు. టెస్లాను



ఏపీకి రప్పించేందుకు రాష్ట్ర ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు (ఈడీబీ) అవసరమైన స్థలాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతోంది. రాష్ట్రానికి పోర్ట్ కనెక్టివిటీ ఉండటంతో సముద్ర మార్గం ద్వారా టెస్లా దిగుమతులు, ఎగుమతులకు సౌకర్యంగా ఉంటుందని ప్రభుత్వం సూచిస్తోందని చెబుతున్నారు. అంతేకాకుండా దేశంలో ఎలక్ట్రానిక్ వాహనాలకు ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో గిరాకీ ఉంది. ప్రస్తుతం దేశంలో అమ్ముడవుతున్న ఈవీ కార్లలో 60 శాతం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోనే ఉన్నాయని అంటున్నారు. దీంతో దక్షిణాదిలో టెస్లా ప్లాంట్ ప్రారంభిస్తే దేశంలో వేగంగా ఉనికిని చాటుకునే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం సలహా ఇస్తోంది. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్నివనరులు సమకూర్చుతామని, పూర్తి సహకారం అందిస్తామని ప్రతిపాదిస్తోంది. ఏపీ ఆఫర్లతో ఇతర రాష్ట్రాలు వెనకడుగు వేస్తున్నాయని చెబుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి పెట్టుబడుల వేటకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. కొద్దిరోజుల్లో ఈ పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండోలో పరిష్కరిస్తోంది. ఈ నేపథ్యంలో టెస్లాను కూడా ఏపీలో పెట్టేలా ఒత్తిడి చేస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో తనకు ఉన్న పలుకుబడిని ముఖ్యమంత్రి చంద్రబాబు వాడుకుంటున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో చంద్రబాబు మాటకు ప్రధాని మోదీ కూడా అధిక ప్రాధాన్యమిస్తుండటంతో టెస్లా ఏపీకి వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని అంటున్నారు

# కేసీఆర్.. తొందర పడుతున్నారా? బీఆర్ఎస్ టాక్!

:తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. ప్రజల్లోకి వచ్చేస్తున్నానంటూ సంకేతాలు ఇచ్చారు. బుధవారం పార్టీ విస్తృత స్థాయి సమావేశం కూడా పెట్టుకున్నారు. అయితే.. ఆయన రాక మంచిదే అయినా.. ప్రజల నాడి ఇంకా బీఆర్ ఎస్‌కు అనుకూలంగా మారలేదన్నది ఆ పార్టీ నాయకులే చెబుతున్నారు.. ఇటీవల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ కూడా.. దాదాపు ఇదే మాట చెప్పుకొచ్చారు. మాకు ఇంకా సమయం ఉంది! అని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లాల స్థాయిలో కూడా ఇదే వినిపిస్తోంది. కాంగ్రెస్ సర్కారు ఏమీ చేయడం లేదని, రైతు బంధును తాము ఎంతో మందికి ఇచ్చామని.. కానీ, ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కారు విఫలమైందని.. కేసీఆర్ చెబుతున్నారు. కానీ, వాస్తవానికి రైతులకు చాలానే చేశామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఇది ఎలా ఉన్నా.. 50 వేల మంది ఉద్యోగాలు ఇవ్వడం.. పోలీసు రిక్రూట్ మెంటు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు.. ఇలా .. రేవంత్‌రెడ్డి సర్కారు దూకుడుగానే పనిచేస్తోంది. దీనిపై సాధారణ ప్రజల్లోనూ పాజిటివ్ టాక్ వినిపిస్తోంది. అయితే.. సాధారణంగా ఏ ప్రభుత్వానికైనా ఉండే చిన్న చిన్న లోపాలు .. రేవంత్‌రెడ్డి సర్కారుకు కూడా ఎదురవుతున్నాయి. ప్రధానంగా అవినీతి పెరుగుతున్న దరిమిలా.. దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని మెజారిటీ ప్రజలు కోరుతున్నారు. చిన్న చిన్న పనులకు కూడా వేలల్లో లంచాలు తీసుకునే సంస్కృతి మరింత పెరిగింది. రాష్ట్ర స్థాయి సచివాలయంలోనే లంచాలకు మరిగిన అధికారులు.. చేతులు తడపందే పనులు చేయడం లేదన్నది నిష్ఠుర సత్యం. ఇక, హైడ్రా దూకుడు మొదట్లో బాగానే ఉన్నా..ఇప్పుడు హైదరాబాదీలను హైడ్రానే కలవర పెడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో నాయకుల ఉదాసీనత.. ప్రజలకు చేరువ కాకపోవడం వంటివి కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలను గమనించే కేసీఆర్.. తాను ప్రజల్లోకి వస్తున్నానని చెబుతున్నారు. కానీ.. ఇప్పటికిప్పుడు బీఆర్ ఎస్ ఆశించినంత వ్యతిరేకత కానీ.. కేసీఆర్‌కు అనుకూలంగా ఉన్న పవనాలు కానీ.. కనిపించడం లేదు. అయినప్పటికీ..




కేసీఆర్ వ్యూహం వేరేగాఉంది. త్వరలోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో విజయం దక్కించుకునేందుకు కేసీఆర్ వ్యూహాత్మకంగా ప్రజల మధ్యకు వస్తున్నానని చెబుతున్నారు. స్థానికంగా సాధారణంగా ప్రభుత్వ పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతారు. దీనిని అడ్డుకుని బీఆర్ ఎస్ జెండా ఎగరేయాలన్నది కేసీఆర్ లక్ష్యం. దీని కోసమే ఆయన ప్రకటనలు చేస్తున్నారని బీఆర్ ఎస్ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు.. పార్టీలో నేతలను కట్టడి చేస్తున్నా ఐక్యత కనిపించక పోవడం .. బీఆర్ ఎస్‌ను కుదిపేస్తున్న అంశం. ముందు ఇంటిని చక్క బెట్టుకుంటే.. బాగుంటుందన్న సూచనలు వస్తున్నాయి. మరి ఏం చేస్తారో చూడాలి.

# కెనడా చరిత్రలోనే అతిపెద్ద బంగారం దోపిడీ.. పంజాబ్‌లో సూత్రధారి..!






:ఢిల్లీ, : కెనడా దేశ చరిత్రలోనే ఎప్పుడూ జరగనంత అతి పెద్ద దొంగతనం జరిగింది. అది కూడా ఏకంగా రూ. 130 కోట్లు (20 మిలియన్ కెనడియన్ డాలర్లు) విలువైన 400 కిలోల బంగారు కడ్డీలు, కరెన్సీ కట్టలు చోరీకి గురయ్యాయి. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఆ బంగారం విలువ భారత కరెన్సీలో రూ. 200 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. కెనడాలోని టొరంటో నగరంలో ఉన్న పియర్సన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ఈ దొంగతనం జరిగింది. ఇది జరిగి రెండేళ్లు గడిచింది. కానీ ఇప్పుడు మళ్లీ ఈ అంశం కొత్తగా తెరపైకి వచ్చింది. ఇంత భారీ దోపిడీకి సూత్రధారిగా భావిస్తున్న వ్యక్తి సిమ్రాన్ ప్రీత్ పనేసర్ భారతీయుడు కావడం ఒక అంశమైతే.. మొహాలీ (పంజాబ్)లోని ఆయన నివాసంపై భారత దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు జరపడంతో మళ్లీ ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేవలం సోదాలే కాదు.. 32 ఏళ్ల సిమ్రాన్ ప్రీత్ పనేసర్‌తో పాటు ఆయన భార్య ప్రీతిని చండీగఢ్ ఈడీ కార్యాలయంలో అధికారులు రోజంతా ప్రశ్నించారు. ఇంతకీ రెండేళ్ల క్రితం టొరంటో విమానాశ్రయంలో ఏం జరిగింది? అంత పెద్ద దొంగతనం ఎలా జరిగింది?

స్విట్జర్లాండ్ నుంచి కెనడాకు బంగారం

2023లో స్విట్జర్లాండ్‌లో విలువైన లోహాల శుద్ధి కర్మాగారమైన వాల్కాంబి నుంచి కెనడాలోని టొరంటో–డొమినియన్ బ్యాంక్ సుమారు 400 కిలోల బంగారం తరలించే ఒప్పందం కుదిరింది. అదే ఏడాది ఏప్రిల్ నెలలో స్విస్ రిటైల్ బ్యాంక్ "రైఫీసెన్ ష్వీజ్" దాదాపు %వి%2.7 మిలియన్ల కెనడియన్ డాలర్ల కరెన్సీ, 53 కేజీల బంగారాన్ని వాంకోవర్ బులియన్ అండ్ కరెన్సీ ఎక్స్ఛేంజ్‌కు కరెన్సీని రవాణా చేయాలనుకుంది. మొత్తంగా 2 స్విట్జర్లాండ్ కంపెనీలు పెద్ద మొత్తంలో బంగారం, కరెన్సీని కెనడాకు సురక్షితంగా తరలించేందుకు బ్రింక్స్ స్విట్జర్లాండ్ లిమిటెడ్ సంస్థ, బ్రింక్స్ ఎయిర్ కెనడా సంస్థలతో ఒప్పందం చేసుకున్నాయి. వాటిని ఒక కంటైనర్‌లో భద్రపరిచి కెనడాలోని టొరంటో పియర్సన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేర్చడం వరకు సాఫీగానే సాగింది. కానీ ఆ తర్వాతే మొత్తం కథ ఊహించని మలుపు తిరిగింది.

నకిలీ షిప్పింగ్ డాక్యుమెంట్లతో ఘరానా చోరీ

కంటైనర్‌లో కెనడా చేరుకున్న బంగారాన్ని దోచుకునేందుకు చాలా ముందు నుంచే వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధమయ్యాయి. 2023 ఏప్రిల్ 17 మధ్యాహ్నం గం. 3.56కు టొరంటో పియర్సన్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న ఎయిర్ కెనడా (%ూఅతీ ఝఋఝ% 881) కార్గో విమానం నుంచి బంగారం, కరెన్సీతో కూడిన కంటైనర్‌ను దించి సాయంత్రం గం. 5.50కు ఎయిర్ కెనడా హోల్డింగ్ ఫెసిలిటీ (కంటైనర్లను తాత్కాలికంగా భద్రపరిచే ప్రాంతం)కు తరలించింది. కాసేపటికే.. అంటే సరిగ్గా సాయంత్రం గం. 6:32కు ఐదు టన్నుల ట్రక్కు ఎయిర్ కెనడా కార్గో బేకు చేరుకుంది. దాని డ్రైవర్ నకిలీ షిప్పింగ్ పత్రాన్ని సమర్పించాడు. ఎయిర్ కెనడా సిబ్బంది ఫోర్క్‌లిఫ్ట్ ఉపయోగించి బంగారం, విదేశీ కరెన్సీతో కూడిన కంటైనర్‌ను ట్రక్కుపైకి ఎక్కించారు. లోడ్ చేసిన తర్వాత, ట్రక్కు హైవే 401లో పశ్చిమాన ఉన్న డిక్సన్ రోడ్‌లో ప్రయాణించి, ఆపై మిల్టన్‌కు ఉత్తరాన ఉన్న గ్రామీణ ప్రాంతంలోకి వెళ్లిపోయింది. కొన్ని గంటల తర్వాత, బ్రింక్స్ కెనడా ట్రక్ ఆ షిప్‌మెంట్‌ను తీసుకోవడానికి వచ్చింది. ఆ ట్రక్ సిబ్బంది తమ దగ్గరున్న అసలైన షిప్పింగ్ డాక్యుమెంట్లను చూపించారు. ఎయిర్ కెనడా సిబ్బంది ఆ కంటైనర్ కోసం వెతికారు. కాసేపటి తర్వాత వారికి అసలు విషయం అర్థమైంది. నకిలీ పత్రాలతో ఆ కంటైనర్‌ను అప్పటికే తీసుకెళ్లిపోయారని గ్రహించిన సిబ్బంది విషయాన్ని కెనడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.సాధారణంగా కార్గో విమానాల్లో వచ్చే సరుకును వేబిల్, ఇతర షిప్పింగ్ డాక్యుమెంట్లను చూపించి సంబంధిత వ్యాపార సంస్థలు తీసుకెళు తుంటాయి. ఆ రకంగా అక్కడ జరిగే రోజువారీ కార్యాకలాపాలను గమనించిన ఘరానా దొంగలు.. ముందు రోజు సముద్ర ఆహార కంటైనర్ కోసం ఉపయోగించిన వేబిల్, షిప్పింగ్ డాక్యుమెంట్లలో మార్పులు చేసి.. బంగారం కంటైనర్‌ను కొట్టేశారు.

కెనడాలో తీగలాగితే.. పంజాబ్‌లో డొంక కదిలింది

కెనడా పోలీసుల దర్యాప్తులో ఈ దొంగతనానికి ప్రధాన సూత్రధారి సిమ్రాన్ ప్రీత్ పనేసర్‌గా గుర్తించారు. అతిపెద్ద బంగారు దోపిడీలో పాల్గొన్న 9 మంది అనుమానితులలో పనేసర్ ఒకరు. దొంగతనం జరిగిన వెంటనే ఆయన కెనడా వదిలి భారత్‌కు పారిపోయినట్టు కెనడియన్ రికార్డుల్లో ఉంది. కెనడా అధికారులు ఇచ్చిన సమాచారం.. దర్యాప్తులో వెల్లడైన విషయాల ఆధారంగా ఫిబ్రవరి 21 (శుక్రవారం) నాడు మొహాలీలోని సెక్టార్ 79లోని పనేసర్ ఇంట్లో ఉదయం గం. 7.00 నుంచి %జుఐ% అధికారులు దాడులు ప్రారంభించారు. ఉదయం గం. 9.00 తర్వాత, పనేసర్, ఆయన భార్య ప్రీతిని చండీగఢ్ %జుఐ% కార్యాలయంలో ప్రశ్నించారు. ఈడీ విచారణలో ఏం బయటపడింది అన్న విషయంపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే తాము పనేసర్ నివాసంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, పత్రాలను స్వాధీనం చేసుకున్నామని, వాటిని విశ్లేషిస్తున్నామని ఈడీ అధికారులు తెలిపారు. అలాగే హోషియార్‌పూర్‌లోని అతని మామ వ్యాపార సంస్థలను కూడా సోదాలు చేసినట్టు తెలిపారు. కెనడా దర్యాప్తులో వెల్లడైన సమచారం ప్రకారం దొంగతనం జరిగిన సమయంలో పనేసర్ 'ఎయిర్ కెనడా' కార్యకలాపాల నియంత్రణ విభాగంలో తాత్కాలిక పర్యవేక్షకుడిగా ఉన్నారు. స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ నగరం నుంచి వస్తున్న విమానంలో బంగారం, విదేశీ కరెన్సీతో కూడిన కంటైనర్ వస్తున్న సమాచారం పనేసర్ దగ్గర ఉంది. ఆ సమయంలో సిమ్రాన్‌ప్రీత్ పనేసర్ కెనడాలోని బ్రాంప్టన్‌లో నివసించేవాడు. దోపిడీ జరిగిన వెంటనే పనేసర్ కెనడా వదిలి భారతదేశానికి తిరిగొచ్చేశాడు. దొంగతనం జరిగిన తర్వాత సీసీటీవీలు, ఫోన్ కాల్స్, ఇతర అంశాలను పరిశీలించిన కెనడా దర్యాప్తు అధికారులు బంగారాన్ని తీసుకెళ్లే విమానం గురించే ఎక్కువగా సంభాషించినట్టు గుర్తించారు. ఆ కంటైనర్‌ను అడుగడుగునా ట్రాక్ చేస్తూ.. చివరకు తెలివిగా నకిలీ వే బిల్లులు, డాక్యుమెంట్లతో కంటైనర్‌ను ఎత్తుకెళ్లిపోయారు. ఇప్పుడు ఈడీ దాడులతో రెండేళ్ల తర్వాత వెలుగులోకి వచ్చిన ఈ ఘరానా చోరీ ఉదంతంలో తదుపరి ఎలాంటి విషయాలు బయటికొస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

## 'మోదీ చెప్పినా.. మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు'



ఢిల్లీ: నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లుగా అభివృద్ధి ఎజెండాతో పేదలకు సంక్షేమ పథకాలతో అవినీతి రహిత ప్రజల పాలన అందిస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. విపక్ష పార్టీలు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు తమిళనాడులో డీఎంకే, తెలంగాణలో బీఆర్ఎస్ లు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని లక్ష్మణ్ మండిపడ్డారు. ఆ పార్టీలు కులం, మతం పేరు మీద రాజకీయాలు చేస్తూ.. కొత్త ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నాయని విమర్శించారు. డిలిమిటేషన్ ప్రక్రియ కొనసాగితే దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలకు ఎటువంటి తగ్గింపులు ఉండవని ప్రధాని మోదీ స్వయంగా చెప్పినా తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేటీఆర్, వినోద్, స్టాలిన్ పదే పదే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు లక్ష్మణ్. తమిళనాడు పర్యటనలో కేంద్ర మంత్రి అమిత్ షా దక్షిణాది ప్రాంతాల్లో ఒక్కసీటు కూడా తగ్గదని స్పష్టం చేశారని, కానీ లేని ఎజెండాను సృష్టించి ప్రాంతీయ పార్టీలు ప్రజల నుంచి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.

## ఎడతెగని హిమపాతం.. స్కూళ్లు, కాలేజీలు మూసివేత




సిమ్లా: హిమాచల్ ప్రదేశ్ ను హిమపాతం ఇంకా వీడటం లేదు. లాహౌల్ స్పితి జిల్లాలో ఎడతెగని రీతిలో భారీగా మంచు కురుస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి అడపాదడపా ఇదే పరిస్థితి ఏర్పడుతోంది. భారీగా మంచు పడుతున్న నేపథ్యంలో లాహౌల్ స్పితి జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్ర విద్యాశాఖ అదేశాలు జారీ చేసింది. గడచిన మూడు రోజులుగా లాహౌల్ స్పితి లో హిమపాతం కురుస్తోంది. నేడు (గురువారం) సిమ్లాలో తేలికపాటి వర్షం కుర్తుస్తోంది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం మనాలి సమీపంలోని ధుండిలో కొండచరియలు విరిగిపడిన కారణంగా, లేహ్ మనాలి హైవేను మూసివేశారు. దీంతో మనాలిలోని సోలాంగ్ వ్యాలీని దాటి ముందుకు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. అటల్ టన్నెల్ దక్షిణ, ఉత్తర పోర్టల్‌లలో రెండు అడుగుల ఎత్తున మంచు పేరుకుపోయింది. ఇటువంటి పరిస్థితిలో స్థానికులు తమ ఇళ్లలోనే ఉండాలని, బయటకు రావద్దని అధికారులు సూచించారు. ధర్మశాలలో భారీ వర్షం కారణంగా పోలీసు నియామక ప్రక్రియను మార్చి 9కి వాయిదా వేశారు. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రోహ్తాంగ్ పాస్ వద్ద దాదాపు రెండున్నర అడుగుల మేరకు మంచు కురిసింది. ఈ కారణంగా ఫిబ్రవరి 19 నుండి లాహౌల్ స్పితికి హెచ్ఆర్‌టీసీ బస్సు సర్వీసులను నిరవధికంగా నిలిపివేశారు. ఫిబ్రవరి 26- 28 మధ్య భారీ వర్షాలు/హిమపాతం సంభవించే అవకాశం ఉన్నందున హిమాచల్ ప్రదేశ్‌లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.ు

## నాకు హెలికాప్టర్లో తిరగాలి అన్న షోకు లేదు



మహబూబ్ నగర్: మరో రెండు మూడు రోజుల్లో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అదే సమయంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను రెండు, మూడు నెలల్లో పునః ప్రారంభిస్తామన్నారు మంత్రి.' పదేళ్ల పాటు అధికారులంలో ఉన్న బీఆర్ఎస్.. ఈరోజు ఎస్ఎల్బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతోంది. హరీష్ రావు మాటలు పూర్తి అబద్ధాలు.. గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీల గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ వాళ్లు పనులు వదిలిపెట్టి వెళ్లారు. వారు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీల నీళ్లు వచ్చి, మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవి. మేము ప్రజాస్వామ్యుతంగా జరిగిన ప్రమాదంపై అందరూ చూసేందుకు అనుమతి ఇస్తున్నాం. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న మాకు ఎలాంటి అనుమతులు ఇ?వ్వలేదు. వాళ్ల హయాంలో 1.81 లక్షల కోట్లు ఖర్చు పెట్టి నామమాత్రపు పనులు చేశారు. వారి హయాంలోనే నీటి పారుదల శాఖ నిర్వీర్యం అయ్యింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరు కూడా పరామర్శకు రాలేదు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దేవాదులలో ఏడుమంది చనిపోతే, అస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయి. హరీష్ ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడారా?, ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేకున్న పరిస్థితి. ఇప్పుడు ఇక్కడకి వచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయి హరీష్ రావు ఎప్పుడైనా ఆ విషయం గురించి మాట్లాడావా..ఎన్నో ప్రమాదాలు జరిగినప్పుడు వారి హయాంలో అడిగే నాథుడే లేకున్న పరిస్థితి.ఇక్కడికి వచ్చి పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు. పాలమూరు రంగారెడ్డి లో 27,500 కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరాకు కూడా నిరంది ఇవ్వలేదు. ఎస్ఎల్బీసీకి కరెంట్ కట్ చేస్తే డి ఓటరింగ్ చేయలేక పనులు ఆగిపోయాయి అప్పుడు జగదీశ్ రెడ్డి మంత్రిగా ఉన్నాడు ఏమి చేశాడు. నాకు హెలికాప్టర్ లో తిరగాలి అన్న షోకు లేదు.. నేను ఓ పైలట్ ను. భారతదేశంలో టన్నెల్ ప్రమాదాలలో అత్యంత నిపుణులను కలిగిన 11 ఏజెన్సీలను తీసుకువచ్చి సమర్థవంతంగా మా ప్రభుత్వం సహి చర్యలు నిర్వహించింది. బీఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు ప్రత్యేక అబద్ధాలు ఆ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాను' ' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సత్య వర్ధన్‌కు నార్కో టెస్ట్‌లు చేయిస్తే నిజాలు బయటకొస్తాయి.. కోర్టులో వంశీ



విజయవాడ: మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోలీసు కస్టడీ ముగిసింది. కస్టడీ అనంతరం పోలీసులు వంశీని విజయవాడ జిల్లా కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ వద్ద వంశీ కీలక వ్యాఖ్యలు చేశారు. సత్య వర్ధన్‌కు నార్కో అనాలసిస్ పరీక్షలు నిర్వహిస్తే ఈ కేసులో అసలు నిజాలు బయటకు వస్తాయన్నారు. తనను కేసుతో సంబంధం లేని ప్రశ్నలు అడిగారని న్యాయమూర్తికి తెలిపారు. జైల్లో తనను ఒంటరిగా సెల్‌లో ఉంచారని,తనకు ఆస్తమా సమస్య ఉందని ఏదైనా అనారోగ్య సమస్య వస్తే ఇబ్బందని అని అన్నారు. అందుకే తనతో పాటు వేరే వారిని కూడా సెల్‌లో ఉంచాలని కోరారు. వంశీ విజ్ఞప్తిపై స్పందించిన న్యాయమూర్తి ఇప్పటికే మీకు దగ్గరలో అటెండర్ సౌకర్యం కల్పించారు కదా? అని ప్రశ్నించారు. అందుకు వంశీ భద్రత దృష్ట్యా మాత్రమే సెల్‌లో ఒంటరిగా ఉంచామని జైలు అధికారులు వివరణిచ్చారు. హెల్త్ పరిశీలనకు ఒక వార్డెన్‌ను ఏర్పాటుకు తమకు అభ్యంతరం లేదని చెప్పారు. దీంతో వంశీతో పాటు వేరే వారిని సెల్ ఉంచేందుకు న్యాయమూర్తి జైలు అధికారులకు జారీ చేశారు.

# 'రక్తహీనత ముక్త్‌భారత్' ఇంకెప్పుడు?




గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటేనే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారు. అప్పుడే మన భావి భారతం ఆరోగ్యంగా ఎదుగుతుంది. ఇది ఎవ్వరూ కాదనలేని సత్యం. కానీ మన దేశంలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం. దేశంలో 15 నుంచి 49 ఏండ్ల లోపు గర్భిణుల్లో సగానికన్నా ఎక్కువ మంది రక్తహీనతతో బాధపడుతున్నారని తాజా లెక్కలు చెబుతున్నాయి. ఇవేవో ప్రయివేటు సంస్థలు చెప్పిన లెక్కలనుకుంటే పప్పులో కాలేసినట్టే. స్వయంగా కేంద్ర ప్రభుత్వమే ఇటీవల ప్రకటించిన పచ్చినిజాలు. అయిదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019-21) ప్రకారం మన దేశంలో గర్భం ధరించిన మహిళల స్థితి పై విధంగా ఉంది. అంతేకాదు రాష్ట్రాల వారీగా రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణుల శాతాన్ని కూడా ఈ నివేదిక బయటపెట్టింది. వీటిలో గుజరాత్, త్రిపుర వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలే అగ్రభాగాన ఉండటం గమనార్హం. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం నుంచి రక్తహీత సమస్యను తరిమేస్తామంటూ 2018లో 'రక్తహీనత ముక్త్‌భారత్' (రక్తహీనత రహిత భారతం) అనే విధానాన్ని ఎంతో గొప్పగా ప్రవేశపెట్టింది. ఇది అమల్లోకి వచ్చి ఏడేండ్లు గడుస్తున్నా ఫలితాల్లో పెద్దగా తేడాలు కనిపించడం లేదని తాజా సర్వేలే చెబుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే 5 ప్రకారం కూడా మహిళలు, కౌమార దశలో ఉన్న బాలికల్లో, గర్భిణుల్లో రక్తహీనత ఎక్కువగా ఉందని తేలింది. నిజానికి రక్తహీనత ముక్త్‌భారత్ అన్న సంకల్పంతో మొత్తం ఆరు లక్ష్యాలతో నివారణ మార్గాలను కేంద్రం సూచించింది. ఆ మేరకు ఆహార విధానం, వైద్య చికిత్స, ఐరన్ లోపాన్ని నివారించడం, తీవ్రమైన రక్తహీనత ఉన్న గర్భిణులను గుర్తించి వారికి తగిన చికిత్స అందించడం, దీని కోసం మెడికల్ ఆఫీసర్లకు, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు శిక్షణ ఇవ్వడం వంటి విధానాలను ఎంతో ఆర్భాటంగా తీసుకొచ్చింది. కానీ ఇవేవీ ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. మన తెలుగు రాష్ట్రాల్లో కూడా రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతూనే ఉంది. ఇక తెలంగాణలోనూ మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటోం దని అనేక లెక్కల సారాంశం. 15 నుంచి 45 ఏండ్లుగల మహిళలు మన రాష్ట్రంలో 57.6 శాతం ఉండగా, వీరిలో అత్యధిక శాతం పౌష్టికాహార లోపం వల్ల రక్తహీనతతో బాధపడుతున్నారని తేలింది. నిజానికి 2014-15తో పోల్చితే 2018-19లో సమస్య మరింత పెరిగింది. దీన్ని బట్టి సమస్య ఎంత తీవ్రంగా ఉందో, బీజేపీ తీసుకొచ్చిన రక్తహీనత ముక్త్‌భారత్ ఏ మేరకు పని చేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గర్భిణి దశలో పోషకాహారం తీసుకోక పోవడం వల్ల తల్లీబిడ్డలపై దుష్ప్రభావం చూపుతోందని ఎన్నో నివేదికలు చెబుతున్నాయి. నాడీ సంబంధిత సమస్యలు, తక్కువ బరువు, నెలలు నిండకుండా పిల్లలు పుట్టడం, మృతశిశువు జన్మించడం వంటి సమస్యలకు గర్భిణులు ఎదుర్కొంటున్న రక్తహీనతే ప్రధాన కారణం. రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లోని గర్భిణులకు పౌష్టికాహార సరుకులు అందడం గగనంగా మారిపోయిందనేది ఎవ్వరూ కాదనలేని వాస్తవం. ప్రభుత్వాలు ఏండ్లుగా ఎన్ని విధానాలు తీసుకొచ్చినా రక్తహీనతను నివారించలేకపోతున్నాయి. పైగా నేడు మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా గర్భిణుల ఆరోగ్యం మరింత అధ్వాన్నంగా తయారవుతోంది. దేశంలోని పెద్ద రాష్ట్రాల కేటగిరిలో అత్యధికంగా పశ్చిమబెంగాల్‌లో 71.7 శాతం మంది రక్తహీనత బాధితులు నమోదయ్యారు. ఈ దుస్థితికి పౌష్టికాహార లోపమే ప్రధాన కారణమనేది నిపుణుల మాట. అలాగే ప్రసవ సమయంలో అధిక రక్తస్రావమైనప్పుడు రక్తహీనత ప్రాణాంతకంగా కూడా మారుతోంది. బాలింత మరణాలకు దాదాపు 70 శాతం ఇదే ప్రధాన కారణం. వీటికి తోడు విటమిన్ బి12, ఫోలేట్, ఎ విటమిన్ లోపాలు, వాయు కాలుష్యం కూడా తోడై సమస్యను మరింత జఠిలం చేస్తున్నదని నిపుణులు చెబుతున్నారు. కనుక పాలకులు సమస్య పరిష్కారం కోసం ఈ వైపుగా కూడా తక్షణం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. సమస్య మూలాల్లోకి వెళ్లకుండా పరిష్కరించడం సాధ్యంకాదు. ఆరోగ్య భారతం నిర్మితమవ్వాలంటే గర్భిణులకు పౌష్టికాహారం అందుబాటులో ఉండాలి. రక్తహీనతకు గురికాకుండా వారు ఆరోగ్యంగా ఉండేలా చూడాలి. ఇది ప్రభుత్వాల కనీస బాధ్యత. దేశంలో మహిళల ఆరోగ్యాన్ని, భావిభారతాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా గర్భిణుల్లో రక్తహీనత సమస్యను పరిష్కరించాలి. అభివృద్ధిని ప్రజల అవసరాలు తీర్చడంలో, వారి జీవన ప్రమాణాలను పెం పొందించే విధంగా చూడాలి. తాజా నివేదికలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో తక్షణ చర్యలు చేపట్టాలి.

# విదేశీ సాయంపై ఇక ఆచితూచి





ఇటీవలే పదవీబాధ్యతలు చేపట్టిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన మిత్రుడు, ప్రపంచ కోటీశ్వరుడు ఎలాన్ మస్క్‌లతో పాటు ఇండియాలోని రాజకీయ నేతల పుణ్యమాని యుఎస్ ఎయిడ్ అనే వ్యవహారనామంతో ప్రాచుర్యం పొందిన యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ సంస్థ ఇప్పుడు అందరి నోళ్లలోనూ నానుతోంది. ఇండియాలో ఓటింగ్ పెంచేందుకు బైడెన్ హయాంలో 182 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిందని, ఇండియాలో ఎవరినో గెలిపించేందుకు ఇది బైడెన్ ప్రభుత్వం చేసిన సహాయమని ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ (డోజ్) 'పరిశోధన'లో వెల్లడి కావడం, ఆ వెంటనే ఈ సహాయాన్ని నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడం ఈ గలభాకు కారణం. లేడికి లేచిందే పరుగన్నట్లు బుద్ధికి ఏది తోస్తే అది, నోటికి ఏది వస్తే అది మాట్లాడే స్వభావం గల అగ్రరాజ్యాధినేత ఇలా ప్రకటించారో లేదో ఇండియాలో రాజకీయ రగడ మొదలైంది.అమెరికాలో ఆయన ఆరోపణలు చేసిందే తడవు ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్లు బిజెపి, కాంగ్రెస్ నేతలు అందిపుచ్చుకుని, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడం మొదలుపెట్టారు. ట్రంప్ మాటల్లో నిజమెంత, యుఎస్ ఎయిడ్ నిధులు ఎప్పుడు వచ్చాయి. ఎవరికి అందాయి? వంటి కనీస సమాచారాన్ని సైతం సేకరించకుండా ఆరోపణలు సంధించుకోవడం ద్వారా దేశ ప్రతిష్ఠను బజారున పడేస్తున్నామనే ఇంగితజ్ఞానం మన నేతలకు కొరవడటం విచారకరం. యుఎస్ ఎయిడ్ నిధులను ఆపివేయడంతో ట్రంప్ ఆగలేదు. అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు యుఎస్ ఎయిడ్ కోసం పనిచేస్తున్న 1600 మందిని ఉద్యోగాలలోంచి తొలగించడమే కాకుండా, మరో నాలుగువేల పైచిలుకుమందిని సెలవుపై పంపించారు. ఒకప్పుడు అమెరికా, రష్యా వంటి బడా దేశాల ఆర్థిక సహకారంపై ఆధారపడిన ఇండియా ఆ తర్వాతి కాలంలో ప్రపంచపటంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆర్థిక, సామాజిక రంగాల్లో అనేక దేశాలకు ఆదర్శంగా ఉండటమే కాదు, తన వంతుగా పలు దేశాలకు ఆర్థిక వితరణ అందిస్తోందన్న సంగతి గమనార్హం.తనతో సరిహద్దులు పంచుకుంటున్న బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, భూటాన్ వంటి దేశాలకే కాకుండా ఆఫ్రికాకు సైతం చేయూతనందిస్తోంది. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఒఆర్ఎఫ్) నివేదిక ప్రకారం గ్రాంట్లు, రుణాలు, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల అమలుకోసం గత రెండున్నర దశాబ్దాలలో 65 దేశాలకు 48 బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందించింది. అమెరికాతో పోలిస్తే ఇది తక్కువ మొత్తమే కావచ్చు, కానీ ఇతర దేశాలను ఆదుకోవడంలో తన వంతు పాత్ర పోషిస్తోందన్న విషయాన్ని గుర్తించాలి. ఇండియాకు బైడెన్ హయాంలో అమెరికా నుంచి అందిన 182 కోట్ల రూపాయల సాయం డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నట్లుగా ఓటింగ్ శాతం పెంచేందుకు కాదని భారత ఆర్థిక శాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో యుఎస్ ఎయిడ్ ద్వారా 750 మిలియన్ డాలర్ల నిధులు ఇండియాలో ఆహారం, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం తదితర రంగాలలో చేపట్టిన ఏడు ప్రాజెక్టుల అమలుకోసం అందినవంటూ కుండబద్దలు కొట్టింది. ఇదిలాఉంటే, అమెరికానుంచి అందినట్లుగా చెబుతున్న ఆర్థిక సాయం వాస్తవానికి ఇండియాకు కాకుండా బంగ్లాదేశ్‌కు అందినట్లుగా ఓ ఆంగ్లమీడియా ప్రచురించిన పరిశోధనాత్మక కథనంతో మన రాజకీయ నేతల నోళ్లు మూతబడ్డాయి. జపాన్‌ను సైతం అధిగమించి, ప్రపంచంలో నాలుగో ఆర్థిక శక్తిగా నిలబడేందుకు అమితవేగంతో అడుగులు వేస్తున్న ఇండియాను అప్రదిష్టపాలు చేసేందుకు అగ్రరాజ్యాధినేత సమయం దొరికినప్పుడల్లా అభాండాలు వేస్తున్నారు.ఇండియాకు తమ దేశంనుంచి అందుతున్న సరకులపై విధిస్తున్న అధిక సుంకాల మాట పక్కనబెట్టి, భారత సుంకాలపై నోరు పారేసుకోవడం ఆయనకు అలవాటుగా మారింది. ఈ నేపథ్యంలో విదేశాలనుంచి పొందుతున్న సహాయంపై ఇండియా స్పష్టమైన విధివిధానాలను రూపొందించుకోవాలి. మన దేశం లో ఎన్నికలను ప్రభావితం చేసేందుకు విదేశాలు ఆర్థిక సహాయం అందిస్తున్నాయనే అనుమానాలు ఉంటే, కేంద్రప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించి, నిజానిజాలు నిగ్గుతీయాలే తప్ప పసలేని ఆరోపణలు చేయడంవల్ల ప్రయోజనం ఉండదు. ఈ సందర్భంగా 'అమెరికా సాయాన్ని ఇండియా అవకాశంగా తీసుకుంటోంది. వాస్తవానికి వారే మనకు సాయం చేయవచ్చుకదా?' అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు భవిష్యత్తులో నిజమవ్వాలని, అగ్రరాజ్యానికి ఇండియా ఆర్థిక చేయూతనందించే రోజు రావాలని ఆశిద్దాం.

# సిపిఎస్ రద్దు ఎప్పుడు?



ఇటీవల కేంద్ర ఆర్థిక శాఖలో ఉన్న పి.ఎఫ్.ఆర్.డి. ఏ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఇటీవల ఆమోదించిన యుపిఎస్ విధానాన్ని అమలు చేసుకోవాలని లేఖలు రాయడంతో రాష్ట్ర ప్రభుత్వంలో చర్చనీయాంశమైంది. ఈ యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ మసిపూసి మారేడుకాయ చేయడంలో కేంద్ర ఆర్థికశాఖను మించినవారు లేరు. ఇందుకు మరో తాజా ఉదాహరణ టివి సోమనాథం కమిటీ సిఫారసు చేసిన యూనిఫైడ్ పెన్షన్స్‌కి ఇది చూడడానికి గొప్పగా కనిపిస్తున్నా కరి మింగిన వెలగపండు చందమే అన్న రీతిలో ఉంది. ఇది కేవలం 2024 అక్టోబర్, నవంబర్ మాసాల్లో జరిగిన ఎన్నికల కోసం వచ్చిన పెన్షన్ పథకం. గత ఏప్రిల్, మే నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఉద్యోగుల సెగ తగిలింది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన అంశంగా పాత పెన్షన్ పథకాన్ని ఒపిఎస్‌ను పునరుద్ధరణకు కాంగ్రెస్ ఎంచుకుంది. అదే విధంగా బిజెపి సిపిఎస్ స్థానంలో యుపిఎస్‌ను హడావిడిగా ఆమోదించింది. పాత పెన్షన్ పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై 20 ఏళ్లుగా చేస్తున్న నిరంతరాయ ఆందోళన ఫలిస్తుందని ఆశించిన ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 24న ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ విధానం తీవ్ర నిరాశపరిచింది. కేంద్ర ప్రభుత్వం 2023 మార్చిలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో మార్పులు సూచించడానికి ఆర్థిక కార్యదర్శి టివి సోమనాథన్ కమిటీని నియమించింది.

ఏడాది తర్వాత దీని సిఫారసుల మేరకు యూనిఫైడ్ పెన్షన్స్‌కి 2024 ఆగస్టు 24న కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఉద్యోగి కాంట్రిబ్యూషన్, ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ మాత్రం అలాగే కొనసాగుతుంది. ఒపిఎస్‌లో 20 ఏళ్ల సర్వీస్ ఉంటే పూర్తి పెన్షన్ వచ్చేది యుపిఎస్‌లో దాన్ని పాతికేండ్లు చేశారు. దీనివల్ల వెనుకబడిన, ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలు రిటైర్మెంట్ తరువాత బి.పి.ఎల్ కుటుంబాలుగా మారే అవకాశం ఉంది. అన్ని ఇస్తామంటూనే ఉద్యోగి నుండి వాటాను అడుగుతున్నది ఈ యుపిఎస్ విధానం. ప్రపంచ బ్యాంకు ఒత్తిడితోనే పెన్షన్ సంస్కరణలు, దాని ఆదేశాల మేరకు ఉద్యోగుల నుండి కచ్చితంగా కాంట్రిబ్యూషన్ వసూలు చేయాలి. దేశవిదేశీ పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వ్యక్తులకు అనాయాస పెట్టుబడి సమకూర్చాలి అన్న లక్ష్యంగానే ఈ సిపిఎస్ యుపిఎస్ పెన్షన్ విధానాలు ఉన్నాయి. ఆమోదయోగ్యం కాని ఏకీకృత పెన్షన్ పథకం: ఉద్యోగులకు గౌరవం, ఆర్థిక భద్రతకు భరోసానిచ్చే పథకంగా యూనిఫైడ్ పెన్షన్ స్కీంను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వర్ణించారు. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన జాతీయ పెన్షన్ విధానం (ఎన్‌పిఎస్) అత్యంత లోపభూయిష్టం, నిష్ప్రయోజనకరమైనదని కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లే కదా! అంతమాత్రాన యూనిఫైడ్ పెన్షన్ స్కీం అంత గొప్పదా? అంటే అదేమీ కాదు. జాతీయ పెన్షన్ విధానం కన్నా మెరుగైనదా? వివరంగా పరిశీలిస్తే, యూనిఫైడ్ పెన్షన్ విధానాన్ని ఏ రకంగా చూసినా జాతీయ పెన్షన్ విధానం కన్నా మెరుగైనది కాదు. ఎన్‌పిఎస్ కంటే యుపిఎస్ మెరుగైనదైనప్పుడు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించకుండా మళ్లీ కొత్త పేరుతో యూనిఫైడ్ పెన్షన్ స్కీంను తీసుకురావడం వెనుక కచ్చితంగా కార్పొరేట్ కుట్ర దాగి ఉంది. ఓట్ ఫర్ ఒపిఎస్ పాత పెన్షన్ పునరుద్ధరిస్తామన్న రాష్ట్రం జమ్మూకశ్మీర్‌లో, ఒపిఎస్ ఇచ్చిన జార?ండ్‌లో, హర్యానా, మహారాష్ట్రలలో పోస్టల్ బ్యాలెట్లలో ఆధిక్యం చూపాయి. డిసెంబర్ నెలలో జరిగిన రైల్వే యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో ఒపిఎస్ అంశమే ఆధిపత్యం చెలాయిస్తూ ఎన్నోఏళ్లుగా ఉన్న వ్యవస్థీకృత సంఘాలను ఓడించాయి. అదే విధంగా మన రాష్ట్రంలో గత సాధారణ ఎన్నికల్లో 14 శాసనసభ స్థానాలను గెలుపొందటం కీలకమైంది. సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల ఓట్లే. రాష్ట్రంలో ఫిబ్రవరి 27న జరగనున్న రెండు ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ నియోజకవర్గంలో 45 శాతానికి పైగా ఉపాధ్యాయుల ఓట్లు ఉండటం, పట్టభద్రులు సిపిఎస్ కుటుంబ సభ్యుల ఓట్లు 60,900 ఉండటం, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఒపిఎస్ ప్రకటించడంతో ఆల్‌ఫోర్స్ నరేందర్ రెడ్డికు మద్దతు ఇవ్వడం, అదే విధంగా వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజకవర్గాల్లో 43 శాతానికి సిపిఎస్ ఉపాధ్యాయు ల ఓట్లు ఉండటం, ఈ ఎన్నికల్లో సిపిఎస్ సంఘం నుండి ఎంఎల్‌సి అభ్యర్థులు ఉండటం సర్వత్రా ఆసక్తి నెలకొని ఉంది. మరోసారి పాత పెన్షన్ ఆకాంక్ష తెలుపుటకు, యుపిఎస్‌ను అడ్డువేయుటకు సిపిఎస్ ఉపాధ్యాయులు సిద్ధం అయ్యారో లేదో మార్చి 3 వరకు వేచిచూడాల్సిందే.